డిజిటల్ న్యూస్ పేపర్
ఆదివారం 30, మార్చి 2025

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ మీడియాలో ..
# జయహో "మహానాడు"

పాఠకులకు, ప్రకటనకర్తలకు, కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు
శ్రీ విశ్వావసు నామ సంవత్సర
## ఉగాది శుభాకాంక్షలు

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1 న ప్రారంభమైన మన
మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న
మా అభిమాన పాఠకుల
అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్
మూర్తి సుబ్రమణ్యం
సంపాదక సారధ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)
సారధ్యంలో




డిజిటల్ న్యూస్ పేపర్

ఆదివారం 30, మార్చి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



పాఠకులకు, ప్రకటనకర్తలకు, కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు

శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

- ఎడిటర్

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 30, మార్చి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



# పార్టీయే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి పాదాభివందనం!

- ప్రజల ఆకాంక్షలు తీర్చడానికి పుట్టిన పార్టీ తెలుగుదేశం
- విద్యావంతులను రాజకీయాల్లోకి తెచ్చిన ఏకైక నేత ఎన్టీఆర్!
- ఆత్మగౌరవం పార్టీ నినాదం... తెలుగుజాతి ఉన్నంత వరకు టీడీపీ ఉంటుంది
- మహనీయుడి విజన్ టీడీపీ...
- సంక్షేమ పథకాలను పరిచయం చేసింది టీడీపీనే
- ఆటుపోట్లు, సవాళ్లు ఎదురైనా కార్యకర్తలు జెండా వదల్లేదు.. ప్రతి కార్యకర్త త్యాగాన్ని గుర్తుపెట్టుకుంటా
- పార్టీకి మనమంతా వారసులం.. పెత్తందారులం కాదు
- 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు ఒక అసాధారణ రికార్డ్
- ఎన్నికల హామీలన్నీ నెరవేర్చుతాం
- టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవంలో పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు
- పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్‌కు నివాళి
- అనంతరం కార్యకర్తలు, నేతలతో కలిసి జెండా ఎగురవేసిన సీఎం



మంగళగిరి, మహానాడు: రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక పెను సంచలనమని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసమే టీడీపీ పుట్టిందన్నారు. ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఘనత ప్రపంచంలో ఒక్క తెలుగుదేశానికే దక్కిందని తెలిపారు. నాడు రాష్ట్రంలో పరిస్థితులు చూశాక హైదరాబాద్ వేదికగా తెలుగుదేశం పార్టీ పెడుతున్నట్టు ఎన్టీఆర్ ప్రకటించారని గుర్తు చేశారు. టీడీపీ 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నాయకులు, కార్యకర్తలతో కలిసి వ్యవస్థాకుడు ఎన్టీఆర్‌కు నివాళి అర్పించారు. అనంతరం జెండా ఎగురవేసి కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు.

### రాజకీయాలకు కొత్త నిర్వచనం ఇచ్చిన ఎన్టీఆర్

టీడీపీ స్థాపనకు ముందు రాజకీయాలంటే పెత్తందారీ వ్యవస్థ. చదువురాని వారిని ముందుపెట్టి కొందరు పెత్తనం చేసేవారు. విద్యావంతులను రాజకీయాల్లోకి తెచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే యువరక్తం రావాలని ఆయన ఆలోచించారు. అప్పటి వరకూ పాలనకే ప్రభుత్వాలు పరిమితం కాగా ఎన్టీఆర్ వచ్చాక సంక్షేమానికి శ్రీకారం చుట్టారు. తెలుగువారు ఉన్నంత వరకూ టీడీపీ ఉంటుంది. మనందరం పార్టీకి వారసులమేగానీ పెత్తందారులం కాదు. ఎన్నో పార్టీలు వచ్చాయి... కనుమరుగయ్యాయి. అన్ని రాజకీయ పార్టీలకంటే టీడీపీ భిన్నంగా పనిచేసింది కాబట్టే నిలబడింది. టీడీపీని లేకుండా చేస్తామని విర్రవీగినవారు కాలగర్భంలో కలిసిపోయారు. టీడీపీ స్థాపించిన ముహూర్తబలం, సంకల్పం చాలా గొప్పది. మిగతా.. 2లో

## క్లైమోర్ మైన్లకే భయపడని బ్లడ్...

## కామిడీ పీసులకు భయపడుతుందా?

- సీనియర్లను గౌరవిస్తా ... పనిచేసే జూనియర్లకు ప్రమోషన్ ఇస్తా....
- ఇదే నా స్టయిల్
- ఎత్తిన పసుపు జెండా దించని సైన్యమే మన బలం!
- కార్యకర్త గుర్తింపు కోసం ఇంటా, బయటా పోరాడతా...
- పనిచేసే వారికే పదవులు ఇవ్వాలన్నది మా విధానం
- పార్టీలో యువరక్తం నింపేందుకు సహకరించండి
- సంక్షేమ సారథి ఎన్టీఆర్... అభివృద్ధి ప్రదాత చంద్రన్న
- టీడీపీ ఆవిర్భావ సభలో ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



అమరావతి, మహానాడు: పసుపు జెండా మనకు ఎమోషన్.. 43 ఏళ్ల ప్రయాణం లో ఎన్నో విజయాలు చూసాం, మరెన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నాం.. ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన పసుపు జెండా మాత్రం దించని కేడర్ మనకు మాత్రమే సొంతమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన సభలో లోకేష్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం, మొదటి గెలుపు ఒక చరిత్ర. రాజకీయాల్లో రికార్డులు కొట్టాలన్నా, వాటిని తిరగరాయాలన్నా అది మనకే సాధ్యం. మూడు అక్షరాలు తెలుగు వారి ఆత్మగౌరవం కోసం తొడకొట్టాయి. ఆ మూడు అక్షరాలే తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయి. అవి మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం... ఆ ప్రభంజనం పేరే ఎన్టీఆర్.

### గొప్ప ధైర్యం గల పసుపు సైన్యమే మన బలం

విశ్వ విఖ్యాత నటసార్వభౌమ దివంగత నందమూరి తారకరామారావు 43 ఏళ్ల క్రితం తెలుగు దేశం పార్టీకి పునాది వేశారు. ఆ ముహూర్తబలం గొప్పది.. పునాది గట్టిది. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగువాడి సత్తా ఏంటో ఢిల్లీకి తెలిసేలా చేసిన దమ్మున్న నాయకుడు అన్న ఎన్టీఆర్. 43ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం. ప్రత్యర్థులు మీద పడుతున్నా మీసం మెలేసి తొడకొట్టిన అంజిరెడ్డి తాత లాంటి కార్యకర్తలు మన ధైర్యం. మెడ మీద కత్తి పెట్టి వాళ్ల నాయకుడి పేరు చెప్పమంటే జై టీడీపీ, జై చంద్రబాబు అంటూ ప్రాణాలొదిలిన చంద్రయ్య లాంటి కరుడుగట్టిన కార్యకర్తలు మన పౌరుషం. ప్రత్యర్థులు కత్తులతో దాడి చేసి రక్తమోడుతున్నా పోలింగ్ బూత్ నుంచి కదలని మంజుల లాంటి కార్యకర్తలు మన దమ్ము. 43ఏళ్లుగా పార్టీకి, పసుపు జెండాకు కాపలా కాస్తున్న పసుపు సైన్యానికి నా పాదాభివందనం. మిగతా.. 2లో




## వన్ నేషన్ వన్ ఎలక్షన్ జరగాలి

- నిరంతరం ఎన్నికలు జరుగుతుంటే మంచి పాలన ఉండదు
- మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు

విజయవాడ: అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ ఉగాది అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి. దేశవ్యాప్తంగా ఒకే దేశం ఒకే ఎన్నికపై చర్చ జరుగుతుంది. పదవీ విరమణ చేశా. కానీ పెదవి విరమణ చేయలేదు. ప్రజల ఆకాంక్ష మేరకు నాకు నచ్చిన అభిప్రాయాలని యువతరానికి తెలియచేస్తాను. ఒకే దేశం ఒకే ఎన్నికలు సమర్ధవంతంగా జరగాలి.

కొందరు వ్యతిరేకించేవారు ఉంటారు. వాటి మీద అవగాహన కి రావాలి. లోక్ సభకి శాసన సభకి ఒకే సారి ఎన్నికలు జరగాలి. ఇది కొత్త కోరిక కాదు మోదీ నిర్ణయం కాదు. 1952 లో సాధారణ సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. 1957,1962,67 లో ఇలా ఒకేసారి జరిగాయి. మిగతా.. 2లో



## భారతీయుల వద్ద 25వేల టన్నుల బంగారం!

- దీని విలువ సుమారు రూ.150 లక్షల కోట్లు

న్యూఢిల్లీ,మహానాడు: భారతీయుల వద్ద ఉన్న బంగారం కొన్ని దేశాల రిజర్వు బ్యాంకుల గోల్డ్ నిల్వల కంటే ఎక్కువని HSBC గ్లోబల్ అధ్యయనంలో తేలింది. దాని ప్రకారం భారతీయుల వద్ద 25వేల టన్నులకు పైగా బంగారం ఉంది. దీని విలువ సుమారు రూ. 150 లక్షల కోట్లు. భారత్, US, జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్, రష్యా, చైనా, స్విట్జర్లాండ్, జపాన్ వంటి దేశాల రిజర్వు బ్యాంకుల్లోని బంగారం కంటే ఇది ఎన్నో రెట్లు ఎక్కువ. ముమ్మందు ఈ నిల్వలు మరింత పెరిగే అవకాశం ఉంది.

## ప్రతిఫలిస్తున్న గ్రామ అభివృద్ధి సభల సంకల్పం

- మొగల్తూరు, చెరుకుపల్లి జడ్పీ హైస్కూళ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు
- మన బడి - మన భవిష్యత్తు కార్యక్రమంలో పనులు
- మొగల్తూరు పాఠశాలకు రూ.1.71 కోట్లు, చెరుకువాడ పాఠశాలకు రూ.1.49 కోట్లతో ప్రణాళికలు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో పడుతున్న అభివృద్ధి అడుగులు

మంగళగిరి,మహానాడు: గ్రామాల అభివృద్ధి స్వరూపం మార్చాలనే దృఢమైన సంకల్పంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో ఈ నెల 28వ తేదీన మొగల్తూరు, పెనుగొండ గ్రామాల్లో చేపట్టిన గ్రామ అభివృద్ధి సభల ప్రతిఫలాలు వెంటనే కనిపిస్తున్నాయి. రెండు సభల్లోనూ గ్రామస్థులు పాఠశాలలను బాగు చేయాలని కోరారు. దీనికి సంబంధించి అధికారులకు వినతులు అందజేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కి పవన్ కళ్యాణ్ మొగల్తూరు, చెరుకుపల్లి హైస్కూల్స్ అభివృద్ధి అంశం తెలియచేశారు. నారా లోకేష్ దిశా నిర్దేశంతో అధికారులు సత్వరం స్పందించారు.



మొగల్తూరు జడ్పీ హైస్కూలు సమగ్ర అభివృద్ధికి రూ. 1.71 కోట్లు, పెనుగొండ మండలం, చెరుకువాడ జడ్పీ హైస్కూలు అభివృద్ధి కోసం రూ. 1.49 కోట్లతో విద్యాశాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్దం చేశారు. అభివృద్ధి సభలో పాఠశాలలను బాగు చేయాలని ప్రజల నుంచి వినతులు అందిన వెంటనే 'మన బడి - మన భవిష్యత్తు' కార్యక్రమం కింద విద్యాశాఖ అధికారులు రెండు పాఠశాలలను సందర్శించి, అక్కడ పెండింగ్‌లో మిగతా.. 2లో

## పదేళ్లు నేనే సీఎం!

- పదేళ్లు ముఖ్యమంత్రి కుర్చీ కొడంగల్‌కే ఉంటుంది
- కొడంగల్ నివాసంలో "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్" జిల్లా సన్నాహక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

కొడంగల్: వచ్చే పదేళ్లపాటు తానే సీఎంగా కొనసాగుతానని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ మేరకు తనకు కొడంగల్ ప్రజలు బలమివ్వాలని అభ్యర్థించారు. నేను రాష్ట్రాన్ని చూసుకుంటా. ఇక్కడ కొడంగల్‌ను కంచె వేసుకుని కాపాడుకునే బాధ్యత మా కార్యకర్తలు తీసుకుంటారు. మరో పదేళ్లు మిగతా.. 2లో






## తెలంగాణ విద్యుత్ చరిత్రలో చారిత్రాత్మకమైన ఘట్టం

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

సిమ్లా: ఇతర రాష్ట్రాలలో విద్యుత్ ఉత్పతి ప్లాంట్ల ఏర్పాటుతో తెలంగాణ రాష్ట్రం కొత్త చరిత్ర సృష్టించింది. బిల్ట్ ఓన్ ఆపరేట్ ట్రాన్స్ ఫర్ విధానంలో ఉత్తర భారత దేశంలోని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం లో 22 జల విద్యుత్ ప్రాజెక్ట్ ల నిర్మాణానికి సిద్ధమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా సిమ్లాలో తెలంగాణ ప్రభుత్వం, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుక్కు, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో ఈ అవగాహన ఒప్పందం జరిగింది.

ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ విద్యుత్ సంస్థలు, హిమాచల్ ప్రదేశ్ లోని రెండు ప్రధాన హైడ్రో పవర్ మిగతా.. 2లో

## ఒవైసీ సహా ఎవరు అడ్డుపడ్డా.. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు

- అతి త్వరలోనే పార్లమెంట్ ఆమోదించడం తథ్యం
- మజ్లిస్ దేశద్రోహ పార్టీ
- మతం కోణంలో అడ్డుకుంటే ప్రజలే తిరగబడతారు
- దేశం కోసం కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోం
- దేశ ప్రజలను, ఆస్తిపాస్తులను కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది
- కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- కరీంనగర్‌లో బండి సంజయ్‌ను సన్మానించిన న్యాయవాదులు
- న్యాయవాదుల కాన్ఫరెన్స్ హాలు కోసం రూ.50 లక్షలిస్తానని హామీ



కరీంనగర్: రాజ్యాంగానికి భవిష్యత్‌లో ఆర్ఎస్ఎస్ భావజాలంతోనే ముప్పు పొంచి ఉందంటూ మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మజ్లిస్ పార్టీయే అసలైన దేశద్రోహ పార్టీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం జాతీయవాద భావజాలంతో మిగతా.. 5లో

9లో



## ప్రజాసేవే ఎన్టీఆర్ ట్రస్ట్ లక్ష్యం!

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 30, మార్చి 2025 ||





## వన్ నేషన్ వన్ ఎలక్షన్ జరగాలి

మొదటి పేజీ తరువాయి..

ఇందిరా గాంధీ,నెహ్రూలు ప్రధాని ఉన్నప్పుడు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తున్నాయి. 1985లో రాష్ట్రంలో ఎన్టీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు మరొకసారి ఎన్నికలు వెళ్దాం అన్నారు. ఇందిరా హత్య అనంతరం కాంగ్రెస్ ఎన్నికల్లోకి వెళ్లాయి.

రాష్ట్రంలో ఎన్టీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అలాగే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. సమర్థవంతంగా పరిపాలించే వారికి తప్పకుండ ప్రజలు నిలబడతారు. అంతే కానీ ఈ జమిలి వస్తే బీజేపీ కి అనుకూలంగా ఉంటది అని కొన్ని పార్టీ లు అపోహ పడుతున్నారు. జమిలి ఎన్నికలు నిర్వహిస్తే సమైక్య స్ఫూర్తి దెబ్బ తీస్తుంది. ప్రాంతీయ పార్టీలు నష్టపోతాయనడంలో పస లేదు.అసెంబ్లీలు రద్దు చేయటంలో మధ్యలో ఎన్నికలు నిర్వహించడం తో ఒకే దేశం ఒకే ఎన్నికలు దారి తప్పాయి. అందుకే తిరిగి దేశం అభివృద్ధి చెందటంలో ప్రముఖ పాత్ర వహించే వన్ నేషన్ వన్ ఎలక్షన్ జరగాలి. నిరంతరం ఎన్నికలు జరుగుతుంటే మంచి పాలన ఉండదు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ దేశ భవిష్యత్తుని ముందుకి తీసుకెళ్ళేది. అభివృద్ధిని వేగవంతం చేసేది. ఖర్చు తగ్గుతుంది మ్యాన్ పవర్ సర్దుబాటు జరుగుతుంది. పాలన సజావుగా కొనసాగుతుంది. సంక్షేమం అభివృద్ధి సమానంగా రాష్ట్రాలు ప్రజలకి సుపరిపాలన అందించగలదు. ఏదొక రాష్ట్రాలు ఎలక్షన్ మోడ్ లో ఉంటే ప్రజా పాలనకి ఆటంకాలు ఏర్పడతాయి. ఎన్నికలు కోడ్ అమలులోకి వస్తుంది దీనితో సంక్షేమ పథకాలు అభివృద్ధి వెనక పడుతుంది. పార్లమెంట్ రాష్ట్ర శాసన సభ ఎన్నికలు ఒకేసారి జరిగితే మంచి పాలనతో పాటు దేశ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగ పడుతుంది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌తో పాటు పార్టీ ఫిరాయింపులపై కూడా కఠినమైన చట్టాలు తీసుకురావాలి.

## ప్రతిఫలిస్తున్న గ్రామ అభివృద్ధి సభల సంకల్పం

మొదటి పేజీ తరువాయి..

ఉన్న పనులు, కావాల్సిన సౌక ర్యాలను గుర్తించారు. దీనికి సంబంధించి వెనువెంటనే ఆయా పనులకు ఎంత మేర నిధులు అవసరమవుతాయో ప్రతిపాదనలు సిద్ధం చేసి, నివేదికలు పంపారు. త్వరలోనే ఈ రెండు పాఠ శాలల్లోనూ అభివృద్ధి పనులు మొదలు కానున్నాయి. నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఈ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు సహకరించనున్నారు.

### తెలంగాణ విద్యుత్ చరిత్రలో

## చారిత్రాత్మకమైన ఘట్టం

మొదటి పేజీ తరువాయి..

ప్రాజెక్టులైన సెలి (400 మెగావాట్లు) మరియు మియార్ (120 మెగావాట్లు) అభివృద్ధిలో భాగ స్వామ్యం అవుతాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా పొందే విద్యుత్ తెలంగాణ రాష్ట్ర క్లీన్ - గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ప్రకారం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడనుంది.

**ప్రధానాంశాలు:**

తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాల మధ్య విద్యుత్ ఉత్పత్తి పై అవగాహన ఒప్పందం.

- సెలి (400 MW), మియార్ (120 MW) జల విద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధిలో తెలంగాణ భాగస్వామ్యం.
- తెలంగాణ Clean & Green Energy Policy 2025 ప్రకారం 2030 నాటికి 20000 MW, 2035 నాటికి 40000 MW పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యం లక్ష్యం.
- హిమాచల్ జలవనరుల వినియోగం ద్వారా, తెలంగాణ ప్రజలకు తక్కువ ఖర్చుతో, విశ్వసనీయమైన, పర్యావరణ హిత విద్యుత్ సరఫరా.
- హైడ్రో విద్యుత్ ఉత్పత్తి వ్యయం తక్కువ, థర్మల్ పవర్ తో పోల్చినపుడు మరింత ఆర్థికంగా.
- హిమాచల్‌లో సంవత్సరానికి 9-10 నెలలు హైడ్రో పవర్ ఉత్పత్తికి అనుకూల వాతావరణం.
- ప్రాజెక్టులను తెలంగాణ జెన్కో నామినేషన్ పద్ధతిలో చేపడుతుంది. ఇది అంతర్రాష్ట్ర విద్యుత్ సహకారానికి గొప్ప ఉదాహరణ.

ఈ ఒప్పందం తెలంగాణ-హిమాచల్ మధ్య బలమైన సంబంధాలకు ప్రతిబింబం. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, "తెలంగాణ ప్రభుత్వ విధానం విద్యుత్ భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా సాగుతోంది. పునరుత్పాదక ఇంధన రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టేందుకు మా కృషి సాగుతుంది," అని పేర్కొన్నారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, SPDCL CMD ముషారఫ్ ఫరూఖీ, జెన్కో హైడల్ డైరెక్టర్ సచ్చిదానంద, హిమాచల్ ప్రదేశ్ ఎనర్జీ డైరెక్టర్ రాకేష్ ప్రజాపతి, హిమాచల్ ప్రదేశ్ స్పెషల్ సెక్రటరీ ఎనర్జీ అరిందం చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్లు నేనే సీఎం!

మొదటి పేజీ తరువాయి..

ముఖ్యమంత్రి కుర్చీ కొడంగల్‌లోనే ఉంటుంది. పదేళ్లలో కొడంగల్ అభి వృద్ధి కావాలి. ఎకరం కోటిరూపాయల ధర పలకాలి అని పిలుపునిచ్చారు. రేవంత్‌రెడ్డి ఇంకా ఏమన్నారంటే అమిత్ షా పార్లమెంటులో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను అవమానించేలా మాట్లాడారు. మహాత్మా గాంధీని చంపినవారిని ప్రోత్సహించేలా అమిత్ షా వ్యాఖ్యలు ఉన్నాయి. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందించడం వల్లే దేశంలో సామాజిక పరివర్తన జరిగింది. ప్రజలు కనిపించని దేవుడిగా అంబేద్కర్ ను కొలుస్తున్నారు. ప్రతీ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టుకుని ఆయనను ఆరాధిస్తున్నారు. అలాంటి మహనీయుడిపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ప్రతీ చోట సమావేశాలు నిర్వహించి అంబేద్కర్ స్ఫూర్తిని చాటుతున్నాం. ముఖ్యమంత్రిగా నాకు ఈ బలం ఈ శక్తి మీరిచ్చింది. అసెంబ్లీకి వస్తే వినాల్సి వస్తుందని, వింటే పడాల్సి వస్తుందని కేసీఆర్ రావడంలేదు. వచ్చినవాళ్లకు ఓనమాలు కూడా రావు. చెప్పినా నేర్చుకోరు. సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్లకు ఉండాల్సిన అధికారం కొడంగల్ కు పోయిందని వాళ్లకు దుఃఖం. అందుకే కొడంగల్ ను దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారు. రాష్ట్రమంతా తిరిగి రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత నేను తీసుకుంటా. కొడంగల్‌ను కంచె వేసుకుని కాపాడుకునే బాధ్యత మా కార్యకర్తలు తీసుకుంటారు. పదేళ్లు ముఖ్యమంత్రి కుర్చీ కొడంగల్‌కే ఉంటుంది. పదేళ్లలో కొడంగల్‌ను గొప్పగా అభివృద్ధి చేసుకుందాం. ఇక్కడ కొంతమందిని రెచ్చగొట్టి చిచ్చు పెట్టాలని, భూసేకరణను అడ్డుకోవాలని ప్రయ త్నిస్తున్నారు. భూములు కోల్పోయిన వారి కుటుంబాలకు అక్కడ ఏర్పాటు చేసే కంపెనీల్లో ఇంటికి రెండు ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత నాది. పరిశ్రమలు మన దగ్గర లేకపోవడం వల్లే మన ప్రాంత ప్రజలు వలసలు వెళుతున్నారు. ఇక్కడకు పరిశ్రమలు వస్తే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. మీ కుటుంబంలో ఉద్యోగాలు ఇచ్చి మీ కళ్లల్లో ఆనందం చూడాలన్నదే నా తాపత్రయం. వచ్చే ఐదేళ్లలో మరో పదివేల కోట్లతో కొడం గల్‌ను అద్దంలా తీర్చిదిద్దాలన్నది నా కోరిక, మీకంటే నాకు ఎవరూ ఎక్కువ కాదు. నాయకుడిగా మీ ప్రేమ నాకు చాలు. డీజిల్‌కు పైసలు వసూలు చేసినవాళ్లు ఇవాళ కొడంగల్ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారు. అభివృద్ధిని అడ్డుకుంటే అందరం మునిగిపోతాం. కొడంగల్ భూముల విలువ ఎకరానికి కోటి పెరగాలంటే ఇక్కడ అభివృద్ధి జరగాలి. అభివృద్ధికి అడ్డుపడి ఆపాలని చూసే ఇంటి దొంగలను కొడంగల్ ప్రజలు వదలరు.

# పార్టీయే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి పాదాభివందనం!

మొదటి పేజీ తరువాయి..

చరిత్రలో తెలుగుదేశం నాటి స్వర్ణయుగం అని చెప్పుకునే రోజులు శాశ్వతంగా వస్తాయి. 43 సంవత్సరాలుగా పార్టీకి ఎన్నో సంక్షోభాలు వచ్చాయి. ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా తీసుకున్నాం. సవాళ్లు అధిగమించామంటే అందుకు కార్యకర్తల అండదండలే కారణం. పార్టీయే ప్రాణంగా బతికే పసుపు సైనికులందరికీ మనస్ఫూర్తిగా పాదాభివందనం చేస్తున్నాను. ప్రజల కోసం చేసిన పనులే ఎన్టీఆర్‌ను యుగపురుషుణ్ణి చేశాయి.

### తెలుగువారి ఆత్మ గౌరవం టీడీపీ

తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం. ఎవరైనా చరిత్ర రాస్తే టీడీపీ ఆవిర్భావానికి ముందు తర్వాత అని రాయాలి. తెలుగువారిని అభివృద్ధి పథంలో నడిపించిన పార్టీ టీడీపీ. తెలుగు వారి ఆత్మవిశ్వాసం చాటిన జెండా టీడీపీ. తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన జెండా టీడీపీ. ఆడపడుచులకు అండగా నిలిచిన జెండా టీడీపీ. రైతుల వెన్నంటే ఉండి కన్నీరు తుడిచిన జెండా టీడీపీ. సామాజిక న్యాయం చేస్తున్న జెండా టీడీపీ. భావితరాలకు అండగా నిలిచే జెండా మన పసుపు జెండా. పసుపు జెండాకు ఒక విశిష్టత ఉంది. అన్నదాతలకు అండగా నాగలి, కార్మికులకు, పారిశ్రామిక ప్రగతికి చిహ్నంగా చక్రం, నిరుపేదలకు నీడ అందించేందుకు ఇల్లు... ఈ విశిష్టతలు మన జెండాలో మాత్రమే కనిపిస్తాయి.

### టీడీపీ స్థాపనతో బలహీన వర్గాలకు రాజకీయ అధికారం

అప్పుడే పార్టీ స్థాపించి 43 ఏళ్లు గడిచిపోయాయా అని పిస్తోంది. టీడీపీ వచ్చాకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలకు రాజకీయ అధికారం వచ్చింది. ఒకప్పుడు బీసీలంటే లెక్కలేనితనం ఉండేది. రాజకీయ గుర్తింపు ఉండేది కాదు. బీసీలంటే సమాజానికి వెన్నుముక అనే గుర్తింపు తెచ్చాం. వెనుకబడిన వర్గా లను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మరింత పైకి తెస్తాం. మొన్నటి ఎన్నికల్లో అన్న వర్గాలు, అన్ని కులాలను రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తూ సీట్లు ఇచ్చాం. భవిష్యత్ లోనూ ఏ కులం కూడా మాకు అన్యాయం జరిగింది అనే మాట రాకుండా అందరికీ న్యాయం చేస్తాము. ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకున్నాము.

### కార్యకర్తలే టీడీపీకి బలం

ఆనాడు ఎన్టీఆర్ చైతన్యరథంతో వీధుల్లోకి వెళితే తొమ్మిది నెలలు ఆయనకు అండగా రాత్రింబవళ్లు కార్యకర్తలు పనిచేశారు. వస్తున్నా మీకోసం పాదయాత్రలో భాగంగా 208 రోజులు, 2,817 కిలోమీటర్లు నేను పాదయాత్ర చేస్తే నాకు అండగా నిలబడ్డారు. యువగళం పేరుతో నారా లోకేష్ 226 రోజులు, 3,112 కిలో మీటర్లు పాదయాత్ర చేశారు. 2024లో అధికారంలోకి రావడానికి దోహదం చేసిన యువగళానికి కార్యకర్తలు నీరాజనం పలికారు.

### జాతీయ రాజకీయాల్లో చెరగని ముద్ర టీడీపీది

టీడీపీ ప్రాంతీయ పార్టీ మాత్రమే కాదు. జాతీయ భావాలు ఉండే దేశభక్తి కలిగిన పార్టీ అవకాశాలు మనకు వచ్చాయి. నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యక్తి ఎన్టీఆర్. యునైటడ్ ఫ్రంట్ ఏర్పాటు చేసిన పార్టీ తెలుగుదేశం. ఎన్డీఏ 1, ఎన్డీఏ టూలో అలాగే ప్రస్తుతం కేంద్రం లోనూ టీడీపీ కీలకపాత్ర పోషిస్తోంది . దేశంలో మరే పార్టీకి దక్కని విధంగా పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా టీడీపీ పనిచేసింది. బాబా సాహెబ్ అంబేద్కర్ కి భారతరత్న రావడంలో ఎన్టీఆర్ కీలకపాత్ర పోషించారు. విద్యుత్ సంస్కరణలు తెచ్చింది టీడీపీనే. మౌలిక సదు పాయాల్లోనూ సంస్కరణలకు నాంది పలికాం. విద్యా సంస్కరణలు తెచ్చాం. టీడీపీ ముందుచూపుతోనే సంపద సృష్టి సాధ్యమైంది. ఆనాడు టీడీపీ ప్రారంభించిన పనుల వల్ల దేశంలోనే ఎక్కువ తలసరి ఆదాయం వచ్చే రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.

### కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నారు

టీడీపీ మొదటి నుంచి కార్యకర్తల కోసం ఆలోచించిన పార్టీ. ఒక కార్యకర్తను నడిరోడ్డుపై చంపినప్పుడు ఎంతో బాధపడ్డాను. నేను నిద్రపోని రోజులున్నాయి. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల పిల్లలను చదివించే బాధ్యత తీసుకున్నాం. ఎన్నో సవాళ్లు వచ్చాయి. 43 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో మీ త్యాగాలు చూశాను. మీ కష్టాలు చూశాను. మీ ధైర్యసాహసాలు చూశాను. 2019- 24లో మీరు పడిన బాధలు చూశాను. మీ ఆస్తులను ధ్వంసం చేశారు. టీడీపీని వదిలేస్తే నీ ప్రాణం ఉంటుందని చంద్రయ్య మెడపై కత్తి పెట్టారు.. కానీ నా ప్రాణం పోయినా పర్లేదు టీడీపీ జెండా వదలను అని తుదిశ్వాస వదిలాడు.

మీ త్యాగాలను నేను మరిచిపోలేను. గత పాలకులు విష సంస్కృతి తెచ్చారు. కార్యకర్తల త్యాగాలు గుర్తుంచుకుంటాం. నేను బయటకువస్తే కిలోమీటర్ల కొద్దీ పరుగెత్తిన కార్యకర్తలు ఉన్నారు. రాజకీయ కక్షలకు టీడీపీ దూరం. అదే సమయంలో మంచికి మంచి.. ఎవరైనా చెడు చేసి తప్పించుకోవాలంటే తాట తీస్తాం. కార్యకర్తలు హుషారుగా ఉంటే టీడీపీకి ఓటమి లేదు. కార్యకర్తల్లో జోష్ తగ్గితే విపక్షాలకు కొమ్ములు వస్తాయి. కుటుంబ పెద్దగా మిమ్మల్ని ఆదుకునే బాధ్యత తీసుకుంటాం. కార్యకర్త ఫస్ట్... నాయకుడు తర్వాత. నాయకులు వస్తుంటారు. కానీ కార్యకర్తలు శాశ్వతంగా ఉంటారు. 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు చేసిన ఏకైక పార్టీ టీడీపీ. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన టీడీపీ జనరల్ సెక్రటరీ నారా లోకేష్, పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను..

### ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం

దగా పడ్డ ఏపీని నిలబెట్టి, రాష్ట్రాన్ని పునర్ నిర్మించాలని టీడీపీ, బీజేపీ, జనసేన కలిశాయి. 93 శాతం స్ట్రైక్ రేట్ సాధించాం. మనపై ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అప్పులు చేసి సంక్షేమం ఇస్తే కొన్నాళ్లకు ఆగిపోతాయి. గత పాలకులు రూ.9 లక్షల 74 వేల కోట్ల అప్పులు మిగిల్చారు. అభివృద్ధి ఆగిపోయే పరిస్థితి వచ్చింది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంటుంది. రూ.200 పింఛన్ రూ.2000 వేలకు పెంచాం. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఏడాదికి రూ.250 చొప్పున రూ.వెయ్యి పెంచడానికి ఐదేళ్ల సమయం తీసుకున్నారు. కానీ మనం అధికారంలోకి రాగానే ఒకేసారి రూ.3 వేలు నుంచి రూ.4 వేలకు పింఛను పెంచాం.

దివ్యాంగుల పింఛను రూ.6000కు పెంచాం. డయాలసిస్ రోగులకు రూ.10000 ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ.15,000 ఇస్తున్నాం. ఇదంతా కేవలం మానవత్వంతోనే చేస్తున్నాం. పింఛన్లకు ఏడాదికి రూ.33వేల కోట్లు వెచ్చిస్తున్నాం. అన్నా క్యాంటీన్లు పెట్టాం, దీపం 2 కింద ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఏప్రిల్ , మే నెలలో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం అందిస్తాం. మత్స్యకారులకు రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తాం. గత ఐదేళ్లలో నిలిపేసిన అమరావతి, పోలవరం పనులు తిరిగి ప్రారంభించాం.

### పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం

ఓ వైపు సంక్షేమం, అభివృద్ధి చేస్తూనే రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తున్నాం. రామాయపట్నంలో రూ.90 వేల కోట్ల వ్యయంతో బీపీసీఎల్ రిఫైనరీ వస్తోంది. నక్కపల్లిలో రూ.లక్ష కోట్ల పెట్టుబడితో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పెట్టేందుకు ముందుకొచ్చింది. రూ.లక్షా 90 వేల కోట్ల పెట్టుబడితో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ పెట్టబోతోంది.

రూ.65 వేల కోట్లతో బయో ఫ్యూయల్ అందించేందుకు రిలయన్స్ ముందుకొచ్చింది. రేపు ఉగాది పండుగ రోజున పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ4కు శ్రీకారం చుడుతున్నాం. ఆర్థికంగా బలమైన వారు పేదలను ఆదుకుని పైకి తీసుకురావాలి.

# క్లైమోర్ మైన్లకే భయపడని బ్లడ్...కామిడీ పీసులకు భయపడుతుందా?

మొదటి పేజీ తరువాయి..

### మనకు గల్లీ తెలుసు... ఢిల్లీ తెలుసు!

మనకి గల్లీ పాలిటిక్స్ తెలుసు - ఢిల్లీ పాలిటిక్స్ తెలుసు. జాతీయ రాజకీయాల్లోనూ సైకిల్ ముద్ర ఉంది. కేంద్ర ప్రభుత్వాలను శాసించే అవకాశం వచ్చినా ఎప్పుడూ స్వార్థానికి వాడుకోలేదు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం అని చెప్పిన ఏకైక పార్టీ టీడీపీ. అబ్దుల్ కలాంని రాష్ట్రపతి చేయడం లో మన కృషి ఉంది. జీఎంసీ బాలయోగిని పార్లమెంట్ కు మొదటి దళిత స్పీకర్ చేసింది మనమే. అంబేద్కర్ కి భారతరత్న రావడంలో కీలకపాత్ర పోషించాం. హైవేల నిర్మాణం, విద్యుత్, టెలికం, ఐటీ రంగాలు, డిజిటల్ పేమెంట్స్ ఇలా అనేక సంస్కరణలు తీసుకురావడం లో కీలక పాత్ర పోషించాం. తెలుగు దేశం జెండా పీకేస్తాం అని ఎంతో మంది వచ్చారు. అలాంటి వారు అడ్రెస్స్ లేకుండా పోయారు.

### అరాచకానికి ఎదురొడ్డాం... ప్యాలెస్‌లు బద్దలుగొట్టాం

2019 వరకూ మనం చూసిన రాజకీయం వేరు, 2019 నుండి 2024 వరకూ మనం చూసిన రాజకీయం వేరు. అయిదేళ్ల గతంలో ఎన్నడూ చూడని అరాచక పాలనను మనం ఎదుర్కొన్నాం. మన దేవా లయంపై దాడి చేస్తే వెన్నుచూపకుండా ఎదురు నిలబడ్డాం. మన అధినేత ఇంటికి తాళ్లు కడితే తాళ్లు తెంచుకొని పోరాడాం. క్లైమోర్ మైన్ల కే భయపడని బ్లడ్ మనది. కామిడీ పీసులకు భయపడతామా? నలుగురు ఎమ్మెల్యేలను లాక్కొని ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తాం అన్నవారికి ప్రతిపక్ష హోదా లేకుండా ఇంటికి పంపాం. ప్యాలెస్ లు బద్దలు కొట్టాం. 2024 ఎన్నికల్లో మన స్ట్రయిక్ రేట్ 94 శాతం. 58 శాతం ఓట్ షేర్. 8 ఉమ్మడి జిల్లాలు క్లీన్ స్వీప్ చేశాం. మొన్న జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 65 శాతం ఓట్ షేర్ సాధించాం. ప్రజలు ప్రజా ప్రభుత్వం కావాలని కోరుకున్నారు. వారి ఆకాంక్ష మేరకే ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుంది.

### కార్యకర్తలకు తగిన గుర్తింపునిస్తాం

తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత. ఈ మాట నేను ఊరికే అనడం లేదు. దేశంలో కార్యకర్తలకు గౌరవం ఇచ్చే ఒకే ఒక్క పార్టీ టీడీపీ. మంచి చేస్తే మెచ్చుకుంటారు. తప్పు చేస్తే తాట తీస్తారు. కోటి సభ్యత్వాలు అనేది ఒక ప్రాంతీయ పార్టీకి అసాధ్యమైన రికార్డు. దాన్ని మనం సాధించాం. కేవలం 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు నమోదు చేశాం. ఏపీలో 1 కోటి 53 వేల 551 సభ్యత్వాలు, తెలం గాణలో 1,78,041 సభ్యత్వాలు.. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు మొత్తం... 1కోటి2లక్షల35 వేల 857 సభ్యత్వాలు నమోదయ్యాయి. ప్రమాద బీమా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాం. కార్యకర్తల సంక్షేమం కోసం ఇప్పటివరకు సుమారు రూ.140 కోట్లు ఖర్చు చేసింది టీడీపీ. కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తాం. 2004లో ఫ్యాక్షన్ గొడవల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లలను చదివించి ఉద్యోగాలకు వచ్చేవరకు నిలబడింది చంద్రబాబు. పాదయాత్రలో ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలను కలిశా. ప్రస్తుతం వారు వివిధ కంపెనీల్లో ఉన్నతస్థాయికి చేరారు. దేశ చరిత్రలో ఏ పార్టీలో అది జరగలేదు. అలాంటి నాయకుడు అధ్యక్షుడిగా ఉండటం మన అదృష్టం.

### పనిచేసే వారికి ప్రమోషన్ ఇస్తా....

కార్యకర్తల కోసం నేను బయట ఎంత పోరాడతానో పార్టీలో కూడా అంతే పోరాడతాను. నా లక్ష్యం ఒక్కటే పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు, నాయకులను గుర్తించడమే. గ్రామ స్థాయి నాయకుడు రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదగాలి అనేది నా కోరిక. పార్టీ ముందు ఒక ప్రతిపాదన ఉంచాను. రెండు టర్మ్ లు ఒక పదవి చేసిన తరువాత పైకి అయినా వెళ్ళాలి లేదా ఒక టర్మ్ గ్యాప్ అయినా తీసుకోవాలి. ఇది జరిగితే పార్టీలో కదలిక వస్తుంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నాలుగోసారి పనిచేస్తున్నా. పార్టీలో ప్రక్షాళన నాతోనే మొదలు పెట్టండి. యువకులకు రాజకీయాల్లోకి రావాలనే కోరిక వస్తుంది. నా స్టయిల్ ఒక్కటే... సీనియర్లను గౌరవిస్తా ... పనిచేసే జూనియర్లకు ప్రమోషన్ ఇస్తా. పార్టీ మరో నలభై ఏళ్లు బతకాలి అంటే కొత్త రక్తం ఎక్కించాలి. దానికి అందరి సహకారం కావాలి. పనిచేసిన వారికే పదవి అనేది నా విధానం. నాయకుల చుట్టూ కాదు... ప్రజల చుట్టూ తిరిగే వారికే పదవులు ఇస్తాం. త్వరలోనే అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్నాం.

### రెడ్ బుక్ పేరు చెబితే కొందరికి గుండెపోటు

ఇక ఎక్కడికి వెళ్లినా అందరూ రెడ్ బుక్, రెడ్‌బుక్ అంటున్నారు. రెడ్ బుక్ గురించి నేను మాట్లాడాల్సిన అవసరం లేదు. రెడ్ బుక్ పేరు చెప్పగానే కొంతమందికి గుండెపోటు వస్తుంది. కొంతమంది బాత్ రూంలో జారిపడి చేతులు విరగ్గొట్టుకుంటున్నారు. అర్థం అయ్యిందా రాజా. అధికారంలో ఉన్నాం అని గర్వం వద్దు, ఇగో వద్దు. అందరం కలిసి ప్రజల కోసం పనిచేద్దాం. ప్రజల ఆశీస్సులు ఉంటేనే మనం ఉంటామన్న విషయాన్ని కార్యకర్తలు గుర్తు పెట్టు కోవాలి, ప్రజల మనసు గెలిచేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు నిరంతరం శ్రమించాలని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు.

### పేదరికం లేని సమాజమే టీడీపీ లక్ష్యం

పేదరికం లేని సమాజమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. రూ.200 పెన్షను రెండు వేలు చేసింది మనమే. ఇప్పుడు నాలుగు వేల పెన్షన్ ఇస్తుంది మనమే. దివ్యాంగులకు రూ.6వేలు, పూర్తిగా మంచానికి పరిమితం అయిన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. దేశంలో అత్యధిక పెన్షన్ ఇస్తుంది మనమే.

## లోకేష్ కృషిని ఆదరిద్దాం...

# ఆశీర్వదిద్దాం!



- జన చైతన్య ప్రాపర్టీస్ అధినేత మాదాల చైతన్య



**గుంటూరు, మహానాడు:** ఏపీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోపాటు విద్యా శాఖ మంత్రి లోకేష్ కృషిని ఆదరించి, ఆశీర్వదిద్దామని స్థానిక జన చైతన్య ప్రాపర్టీస్ అధినేత మాదాల చైతన్య అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని, తొమ్మిది నెలల పాలనలో అనేక అద్భుతాలు చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి లోకేష్ సార్థ్యంలో స్వర్ణాంధ్ర సాధన వైపు ఏపీ దూసుకువెళ్తోందన్నారు. ఇందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేయూత ఇస్తున్నారని తెలిపారు. గత సర్కారు పాలన వల్ల అస్తవ్యస్తంగా ఉన్న పాలనయంత్రాంగాన్ని గాడిలో పెట్టడం వంటి సంక్షోభాలను అధిగమిస్తూ అభివృద్ధివైపు రాష్ట్రాన్ని కూటమి సర్కారు తీసుకువెళ్తోందని తెలిపారు. ఒకటో తేదీన క్రమం తప్పకుండా పింఛన్లు, ఉద్యోగులకు జీతాలు ఇస్తోందని, త్వరలోనే మెగా డీఎస్సీ ద్వారా 16,347 మందికి టీచరు పోస్టులను భర్తీ చేయనుందన్నారు. వివిధ సంక్షేమ పథకాలతో పేదలను ఆదుకుంటున్న ప్రభుత్వం కూటమేనని అన్నారు.

డిజిటల్ న్యూస్ పేపర్

ఆదివారం 30, మార్చి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
03
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 30, మార్చి 2025

## కేసీఆర్ ఉగాది శుభాకాంక్షలు

- సాగునీరుతో సమృద్ధిగా పంటలు పండేలా ప్రజలను దీవించాలని ప్రకృతి మాతను ప్రార్థించిన కేసీఆర్



హైదరాబాద్: ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు. రైతన్నలు తమ వ్యవసాయ పనులను ఉగాదినుండి కొత్తగా ప్రారంభిస్తారని, వ్యవసాయ నామ సంవత్సరంగా ఉగాది నిలుస్తుం దన్నారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాలలో పరస్పర సహకారం ప్రేమాభి మానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పర్వదినం అని కేసీఆర్ అన్నారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో, ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉన్నదన్నారు.

చెట్లు పచ్చగా చిగురిస్తూ, ప్రకృతి మాత నూతనోత్సాహాన్ని సంతరించుకుంటుందని, అదే నూతనోత్సాహం ప్రజల జీవితాల్లో నిండాలని కేసీఆర్ కోరుకున్నారు.రైతన్నలు, సబ్బండ వర్గాల సంక్షేమం దిశగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్యాచరణ చేపట్టి, ప్రజల జీవితాల్లో మరింతగా గుణాత్మక మార్పును తీసుకురావాలని ఆశించారు. అప్పుడే విశ్వావసు నామ నూతన సంవత్సరానికి సంపూర్ణత లభిస్తుందని కేసీఆర్ అన్నారు.

## కాంగ్రెస్, బిజెపి నాయకులను గ్రామాల్లో తిరగబోనివ్వం

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ముఖ్యమంత్రి అమలు చేయాల్సిందే
- బీసీ బిల్లుల ఆమోదానికి కేంద్రంపై కాంగ్రెస్, బీజేపీ ఒత్తిడి తేవాలి
- గ్రామాల వారీగా కులాల వారీగా బీసీ జనాభా వివరాలు బయటపెట్టాలి
- బీసీల జనాభాను తగ్గించి... ఓసీల జనాభాను పెంచిన కాంగ్రెస్ సర్కార్
- ఇచ్చిన మాట ప్రకారం ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి
- కామారెడ్డి బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత




కామారెడ్డి: రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకపోతే కాంగ్రెస్, బిజెపి నాయకులను గ్రామాల్లో తిరగనివ్వబోమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. "కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ ఎక్కడైతే చేసిందో...అదే కామారెడ్డి వేదికగా డిక్లరేషన్ చేస్తున్నాం... మాట తప్పితే కాంగ్రెస్ , బీజేపీ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వం. అవసరమైతే మేము కూడా ఢిల్లీ వస్తాం... బిజెపిపై పోరాటం చేస్తాం కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం తప్పించుకునే ప్రయత్నం చేయవద్దు" అని సూచించారు.

శనివారం నాడు తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో కామారెడ్డిలో నిర్వహించిన బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. "బీసీ బిల్లులు అసెంబ్లీ ఆమోదించిన తర్వాత చోటే భాయ్... బడే భాయ్‌కి అప్పగించారు. కోర్టులకు వెళ్తారా... లేదా ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీ కాళ్ల మీద పడతారా మాకు సంబంధం లేదు కానీ 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందే. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. కానీ ఇప్పటివరకు ప్రధాన మంత్రి అపాయింట్మెంట్ ఇవ్వలేదు. తెలంగాణలో కంటే ఎక్కువ ఢిల్లీలోనే ఉండే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధానమంత్రి అపాయింట్మెంట్ ఎందుకు దొరకడం లేదు? బీసీల విషయం వచ్చేసరికి ప్రధాని అపాయింట్మెంట్ ఎందుకు దొరకడం లేదు ?" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీశారు.

తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్ల తరహాలో తెలంగాణలో కూడా అమలు చేయడానికి ప్రధాని మోదీ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.రూ. 4,500 కోట్లు ఖర్చు చేసి 2011లో నిర్వహించిన నివేదికను ఎందుకు బయట పెట్టడం లేదంటే కాంగ్రెస్ వద్ద సమాధానం లేదని, రూ 4500 కోట్లు గంగలో పోశారు కానీ లెక్కలు అయితే బయటకు ఇవ్వలేదనీ విమర్శించారు.

కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలిందని, కానీ కాంగ్రెస్ చేసిన కుల సర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి.. ఓసీల జనాభాను పెంచారని విమర్శించారు. గ్రామాల వారీగా కులాల వారీగా జనాభా లెక్కలు బయటపెట్టాలని, డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదు? అని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ తమ పోరాటం వల్ల దిగొచ్చిన ప్రభుత్వం విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ వేర్వేరు చట్టాలు చేసిందని తెలిపారు. ఇది తాము సాధించిన విజయమని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఈడబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చిన నేపథ్యంలో తెలంగాణలో రిజర్వేషన్లు 54 శాతం అమలవుతున్నాయని, అంటే సుప్రీం కోర్టు విధించిన 50 శాతం పరిమితి మించిన రీత్యా కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేశామని వివరించారు.

బీసీ నాయకత్వం బలపడడానికి ఐదుగురిని రాజ్యసభకు, 8 మందికి ఎమ్మెల్సీ,58 మందికి కార్పొరేషన్ చైర్మన్ల పదవిని ఇచ్చామని, బీఆర్ఎస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని స్పష్టం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ పదవి ఎప్పుడూ బీసీ బిడ్డలకు దక్కలేదని, మొట్టమొదటి సారి రవీందర్ యాదవ్ ను కేసీఆర్ వీసీ చేశారని, అడ్వొకేట్ జనరల్ గా బీసీ బిడ్డ అయిన ప్రసాద్ ను నియమించిన ఘనత కేసీఆర్ దని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, టీఎస్పీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రనంద్, మాజీ జెడ్పిటిసి, బాజిరెడ్డి జగన్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ మోహన్ , మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రావు , యునైటెడ్ ఫూలే ఫ్రంట్ కో కన్వీనర్ బొల్ల శివ ప్రసాద్ , జాగృతి నాయకులు నవీన్ ఆచారి , శ్రీధర్ రావు, సంపత్ గౌడ్ , నరాల సుధాకర్ , చింత మహేష్, యునైటెడ్ ఫుల్ ఫ్రంట్ నాయకులు అలకుంటల హరి ,కొట్టాల యాదగిరి ,ఎత్తరి మారయ్య, గోపు సదనందు, విజేందర్ సాగర్ ,రాచమల్ల బాలకృష్ణ , డి కుమారస్వామి , సాల్వాచారి, డి నరేష్ కుమార్ , గురం శ్రవణ్, అశోక్ యాదవ్ ,లింగం శాలివాహన, పుష్పచారి, మధు, విజయ్ జితేంద్ర తదితరులు పాల్గొన్నారు

## కొలికపూడి మాకొద్దు!

- టీడీపీ కార్యాలయంలో తిరువూరు కార్యకర్తల నినాదాలు
- భారీగా తరలివచ్చిన రమేష్‌రెడ్డి వర్గీయులు



మంగళగిరి: తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకి వ్యతిరేకంగా తిరువూరు టీడీపీ కార్యకర్తలు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి భారీగా తరలివచ్చారు. మాకు కొలికపూడి వద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఉన్న రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు తిరువూరు కార్యకర్తలను సముదాయించారు.

తిరువూరు నుంచి వచ్చిన ముఖ్య నేతలతో పల్లా శ్రీనివాసరావు సమావేశమయ్యారు. పార్టీ గీత దాటితే ఎవరినీ ఉపేక్షించేది లేదని, క్రమశిక్షణ చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కార్యకర్తల అభిప్రాయాలను చంద్రబాబు, లోకేశ్ దృష్టికి తీసుకెళ తానని హామీ ఇచ్చారు.

తిరువూరు నియోజకవర్గానికి చెందిన టీడీపీ నేత అలవాల రమేష్ రెడ్డిపై చర్యలు తీసుకోకపోతే, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని.. కొలికపూడి ఏకంగా టీడీపీ నాయకత్వానికే అల్టిమేటం ఇచ్చారు. ఈ విషయాన్ని టీడీపీ హైకమాండ్ సీరియస్‌గా తీసుకుంది.



ఎమ్మెల్సీగా ఆరేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా బి.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్‌ని శనివారం ఎర్రవెల్లిలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

## విద్యుత్ వనరుల విస్తరణ, గ్రీన్ పవర్ లక్ష్యసాధనలో హిమాచల్ ఒప్పందం గొప్ప ముందడుగు

- జల విద్యుత్‌తో విశ్వసనీయత, ఆర్థికంగా మేలు
- డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు

సిమ్లా: తెలంగాణ రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని, విద్యుత్ వనరుల విస్తరణకు, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో 520 మెగావాట్ల హైడల్ విద్యుత్ ఒప్పందం చేసుకోవడం గొప్ప ముందడుగు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

శనివారం హిమాచల్ ప్రదేశ్ రాజధాని సిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుక్కు ఆ రాష్ట్ర అధికారులతో కలిసి డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు భద్రతను పెంచుకునే అంశానికి కట్టుబడి ఉందని తెలిపారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ప్రతిపాదిత ప్రాజెక్టులు సెలి (400 మెగావాట్లు), మేయర్ (120 మెగావాట్లు) స్వచ్ఛమైన, ఆర్థికంగా మేలైన, విశ్వసనీయమైన విద్యుత్తును పొందడంలో ఉపకరిస్తాయని డిప్యూటీ సీఎం అభివర్ణించారు.


జల విద్యుత్తు అత్యంత విశ్వసనీయమైన గ్రీన్ పవర్. థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు హైడల్ పవర్ ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంటుంది, అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ప్రతి సంవత్సరం పెరుగుతూ ఉండగా హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తుందని వివరించారు.



హిమాచల్ ప్రదేశ్ హిమాలయ పరివాహక నదులతో నిండి ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతరం హైడల్ పవర్ ఉత్పత్తికి అనువుగా ఉంటుంది అన్నారు. హిమాచల్‌తో పోలిస్తే దక్షిణ భారతదేశ నదులపై హైడల్ విద్యుత్ ఉత్పత్తి కాలం పరిమితంగా ఉంటుందని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రభుత్వం హిమాచల్ ప్రదేశ్ సహజ వనరులను వినియోగించుకుని తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, నమ్మకమైన మరియు పర్యావరణ హిత విద్యుత్ ను అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని ఈ ఒప్పందం ముందుకు తీసుకెళుతుంది అన్నారు.

ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్కో నామినేషన్ విధానంలో చేపడుతుంది, తెలంగాణ ప్రభుత్వం గ్రీన్‌పవర్ వాటాను పెంచేందుకు నిరంతరం కృషి చేస్తోంది అని వివరించారు. భారతదేశ విద్యుత్ రంగంలో, అంతరాష్ట్ర సహకారానికి హిమాచల్ ఒప్పందం గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంలో తోడ్పాటును అందించడమే కాకుండా హిమాచల్ ప్రదేశ్ హైడ్రో ఎలక్ట్రిక్ వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సహాయపడుతుందని తెలిపారు.





## నేటితో ముగియనున్న చేనేత ఎగ్జిబిషన్

- ఇప్పటి వరకు రూ.50 లక్షల చేనేత వస్త్రాల అమ్మకాలు
- నగర ప్రజల నుంచి విశేష ఆదరణకు ధన్యవాదాలు
- చేనేతలకు ప్రభుత్వం అవసరమైన సహకారాన్ని అందిస్తున్నది.
- ఆదివారంతో ముగియనున్న చేనేత ఎగ్జిబిషన్

విజయవాడ: చేనేత ఎగ్జిబిషన్‌కు విశేష ఆదరణ లభించడం హర్షనీయమని రాష్ట్ర చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి అన్నారు. విజయవాడ పట్టణంలోని శేషసాయి కళ్యాణమండపంలో ప్రదర్శిస్తున్న చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాల స్టాల్స్‌ను శనివారం అధిక సంఖ్యలో ప్రజలు సందర్శించారని చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి మాట్లాడుతూ నగర ప్రజల ఆదరణతో ఇప్పటి వరకు రూ. 50 లక్షల అమ్మకాలు జరగాయని, అందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారంతో చేనేత ఎగ్జిబిషన్ ముగియనుందని, పట్టణ వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని పిలుపునిచ్చారు. అందరికీ అందుబాటు ధరలో మన్నికైన చేనేత వస్త్రాలు ఎగ్జిబిషన్‌లో ప్రదర్శనలో ఉన్నాయన్నారు.

ఈ ఎగ్జిబిషన్ లో రాష్ట్రానికి చెందిన పొందూరు, ఉప్పాడ, అంగర, పులగర్త, బందరు, మంగళగిరి చీరలు మరియు డ్రెస్ మిటిరీయల్స్, చీరాల చీరలు, డ్రెస్ మెటీరీయల్స్, వెంకటగిరి, ధర్మవరం, మదనపల్లి, ఎమ్మిగనూరు, గద్వాల్, కాంచీపురం, పోచంపల్లి, చీరల స్టాల్స్, తెలంగాణ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, జమ్మూకాశ్మీర్, బీహార్, జార?ండ్, ఉత్తరప్రదేశ్ లకు చెందిన 89 స్టాల్స్ ప్రదర్శనలో ఉన్నాయన్నారు.

ప్రతీ ఒక్కరూ చేనేత వస్త్రాలను ఆదరించాలని ఆమె పిలుపునిచ్చారు. చేనేత వస్త్రాల అమ్మకాల ప్రోత్సాహకంలో భాగంగా రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. నేతన్నలకు ఏడాదిపాటు పని కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నదన్నారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెటింగ్ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి అన్నారు.

## రేవంత్ సోదరులు చెబితినే సెక్రటేరియేట్ ఫైళ్లు కదిలేది!

- రాష్ట్రంలో రేవంత్ రాక్షస పాలన
- సైబర్ పెట్రోలింగ్ పేరుతో తెలంగాణ భవన్ పైనే దృష్టి
- పోలీసు అధికారులు రేవంత్ రెడ్డికి భయపడాల్సిన అవసరం లేదు
- బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

హైదరాబాద్: రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోంది. హోం మంత్రి కూడా ముఖ్యమంత్రే. రాజ్యాంగ వ్యవస్థలన్నిటినీ రేవంత్ ధ్వంసం చేస్తున్నారు. ప్రజల హక్కులను కాపాడాల్సిన సీఎం హరిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో బీ ఆర్ ఎస్ ఆధారాలతో సహా ప్రభుత్వాన్ని నిలదీసింది. బీ ఆర్ ఎస్ సభ లోపలా బయటా గణాంకాలతో సహా రేవంత్ తీరును ఎండగట్టింది.

బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షంగా పోరాడటాన్ని రేవంత్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారు సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిని రేవంత్ రెడ్డి టార్గెట్ చేస్తున్నారు. మార్చి 15 ,16 తేదీల్లో పదిహేను కేసులు పెట్టారు. రీ ట్వీట్ చేసిన వారిపై కేసులు పెడుతున్నారు. ఐటీ యాక్ట్‌కు వ్యతిరేకంగా ఎఫ్ఐఆర్‌లు నమోదు అవుతున్నాయి. కేసీఆర్ హయంలో 2023లో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పడింది.

సైబర్ నేరగాళ్ళ నుంచి ప్రజలను కాపాడటానికి మంచి ఉద్దేశం తో ఆ బ్యూరో పెట్టారు. గొప్ప దార్శనికత తో దాన్ని స్థాపించారు. రేవంత్ హోమ్ మంత్రిగా ఆ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ను దుర్వినియోగం చేస్తున్నారు. డిజిటల్ మోసాల నుంచి ప్రజలను రక్షించాల్సిన ఆ బ్యూరో ను రేవంత్ రెడ్డి బీ ఆర్ ఎస్ సోషల్ మీడియా పై ప్రయోగిస్తున్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు కొందరు, రేవంత్ రెడ్డి తొత్తులుగా పని చేస్తూ కాపీ పేస్ట్ ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేస్తున్నారు.

సైబర్ పెట్రోలింగ్ పేరుతో తెలంగాణ భవన్ పైనే దృష్టి కేంద్రీకరించారు. గాంధీ భవన్ ,బీజేపీ కార్యాలయాలు సైబర్ పెట్రోలింగ్ లో లేవు. రేవంత్ సైన్యం పేరిట కే టీ ఆర్ పై దారుణమైన పోస్టులు పెడితే చర్యలు లేవు. కాంగ్రెస్ బీజేపీ ఎంపీ లు ఎన్ని దారుణమైన పోస్టులు పెడుతున్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు ?ఫెయిర్ నెస్ ,పారదర్శకత ఎక్కడుంది ?




గౌతమ్ ,దిలీప్ కొణతం, క్రిశాంక్ సోషల్ మీడియా పోస్టుల్లో ఎలాంటి అసభ్యత ఉండదు. అయినా కేసులు నమోదు చేస్తున్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకుని తిరుగుతున్నారు. రేవంత్ రాజ్యాంగం ఉల్లంఘిస్తున్నా పట్టించుకోవడం లేదు. బాధితుడు, ఇన్వెస్టిగేటర్ ,జడ్జి అన్ని పాత్రలు రేవంత్ రెడ్డి పోషిస్తున్నారు. జైల్లో తనను ఘోరంగా చూశారని రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో అన్నారు.

జైల్లో తనను బాగా చూసుకున్నారని ఓ ఛానల్ అధినేత కు ఇచ్చిన ఇంటర్వ్యూ లో ఇదే రేవంత్ చెప్పారు. నాగయ్య అనే సహా ఖైదీ తనకు అన్ని చేసిపెట్టారని చెప్పారు. నాగయ్య ను వాడు వీడు కింద కూర్చునే వాడు అంటూ రేవంత్ ఫ్యూడల్ మైండ్ సెట్ ను చాటుకున్నారు. సైబర్ పెట్రోలింగ్ జరగాల్సింది సెక్రటేరియట్ లో.

రేవంత్ అన్న తమ్ముళ్లు చెబితే కానీ సచివాలయం లో ఫైళ్లు కదలడం లేదు. అక్కడ సైబర్ పెట్రోలింగ్ జరగాలి. ఆర్ ఆర్ టాక్స్ యథేచ్చగా వషూలు చేస్తున్నారు ..వాటిపై సైబర్ పెట్రోలింగ్ జరగాలి. దిలీప్ కొణతం ,జర్నలిస్టు రేవతి పై వ్యవస్థీకృత నేరాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నారు ?వారంత తప్పు ఏమి చేశారు? కాంగ్రెస్ బీజేపీ లు కలిసి రాష్ట్రం లో వ్యవస్థీకృత నేరాలు చేస్తున్నాయి. వాటి మీద కేసులు పెట్టాలి. బీ ఆర్ ఎస్ నేతలు ఎన్ని పిర్యాదులు చేసినా పోలీసులు ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేయడం లేదు?

నకిరేకల్ ప్రశ్నా పత్రం లీకేజి కేసులో కే టీ ఆర్ పై మూడు కేసులు పెడతారా ? ఒక్క కేసులో ఒక ఎఫ్ ఐ ఆర్ నే నమోదు చేయాలనీ కోర్టు తీర్పులు ఉన్నాయి. పోలీసు అధికారులు రేవంత్ రెడ్డి కి భయపడాల్సిన అవసరం లేదు. బీ ఆర్ ఎస్ అధికారం లోకి వచ్చాక నిజాయతీ గల అధికారులను గుర్తించి ప్రోత్సహిస్తాం. మాకు ఎలాంటి ఫేవర్ చేయనవసరం లేదు నిబంధనల కనుగుణంగా పనిచేస్తే చాలు.

హరీష్ రావు ను పెట్రోల్ పోసి చంపుతామన్న కాంగ్రెస్ నేత పై పోలీసులు ఎలాంటి కేసు పెట్టలేదు. గాంధీ భవన్ లో కేసుల స్క్రిప్ట్ తయారు చేస్తున్నారు. పోలీసు అధికారులు వాటిని యధాతథంగా ఎఫ్ ఐ ఆర్ లుగా నమోదు చేస్తున్నారు. గొర్రెల స్కాం లో కొడంగల్ కు చెందిన ఓ అధికారిని 52 రోజులు ఆకారణంగా జైల్లో పెట్టారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇప్పటికైనా భాద్యతాయుతంగా పని చేయాలి .లేకపోతే అధికారులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది

బీ ఆర్ ఎస్ సోషల్ మీడియా వారియర్స్ పై తప్పుడు కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి. తప్పు చేస్తున్న పోలీసు అధికారులకు వారి కుటుంబ సభ్యులు కౌన్సెలింగ్ చేయాలి.

వెంకట్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం: బీ ఆర్ ఎస్ వి అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ మా నాయకురాలు కల్వకుంట్ల కవిత పై ఎమ్మెల్సీ బలమూర్ వెంకట్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం. రేవంత్ మెప్పు కోసమే వెంకట్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. బీసీల గొంతుక అవుతున్నందుకే కవిత పై కాంగ్రెస్ కక్ష గట్టింది. అప్పుల పై ప్రభుత్వం చెబుతున్న లెక్కలు తప్పని నిరూపించడమే కవిత చేసిన తప్పా ? బీసీ బిల్లు లోపాలు ఎత్తి చూపడమే కవిత చేసిన తప్పా ?

మొదట్నుంచి కాంగ్రెస్ బీసీ వ్యతిరేకి. మండల్ కమిషన్ ను కూడా గతం లో కాంగ్రెస్ వ్యతిరేకించింది. ఎమ్మెల్సీ వెంకట్ పిచ్చి పిచ్చిగా మాట్లాడితే సహించం. వెంకట్ కవిత కు క్షమాపణ చెప్పాలి. సోషల్ మీడియా ను దుర్వినియోగం చేసింది రేవంత్ రెడ్డే గతం లో మా నేతల మీద కాంగ్రెస్ నేతలు చేసిన అసభ్య పోస్టుల మీద పోలీసులకు ఫిర్యాదు చేశామ్. ముందు వాటిపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు పెట్టి విచారణ చేయాలి. ప్రెస్ మీట్ లో బమ్మెర రామమూర్తి ,అభిలాష్ రంగినేని ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ న్యూస్ పేపర్
ఆదివారం 30, మార్చి 2025
జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 30, మార్చి 2025 ||

# అంజలి కేసులో నిందితుడు దీపక్ టీడీపీ కార్యకర్త

- ఆయన మామ రాజమహేంద్రవరం టీడీపీలో ముఖ్య నేత
- ఆస్పత్రి యాజమాన్యంపై కూడా చర్యలు తీసుకోవాలి
- ఫార్మసిస్ట్ అంజలికి న్యాయం జరిగేదాకా పోరాడుతాం
- పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపైనా వాస్తవాలు చెప్పాలి
- ఆత్మహత్య ప్రయత్నం చేసిన ఫార్మసిస్ట్ అంజలి తల్లిదండ్రులతో కలిసి క్యాంప్ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడిన వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్



**రాజమహేంద్రవరం:** ఆత్మహత్యా యత్నం చేసిన ఫార్మసిస్ట్ అంజలికి న్యాయం జరిగేదాకా పోరాడుతామని, ఆమె కుటుంబానికి వైయస్సార్‌సీపీ అండగా ఉంటుందని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ ప్రకటించారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపైనా వాస్తవాలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఫార్మసిస్ట్ అంజలి కేసులో నిందితుడు దీపక్ టీడీపీ క్రియాశీల కార్యకర్త అని, ఆయన మామ రాజమహేంద్రవరం టీడీపీలో ముఖ్య నేత అని మాజీ ఎంపీ గుర్తు చేశారు. దీపక్ పని చేస్తున్న ఆస్పత్రి యాజమాన్యంపైనా చర్యలు తీసుకోవాలని రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడిన మార్గాని భరత్ కోరారు.

బొల్లినేని కిమ్స్ ఆస్పత్రిలో ఏజీఎంగా పని చేస్తున్న దీపక్ అనే వ్యక్తి కారణంగానే తాను ఆత్మహత్యా యత్నం చేస్తున్నట్లు ఫార్మసిస్ట్ అంజలి సుదీర్ఘ లేఖలో రాసుకొచ్చారు. ఆమెను దీపక్ శారీరకంగా, మానసికంగా హింసించాడు. అందుకు తగిన ఆధారాలు కూడా ఉన్నాయి. అంజలి కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలి. లేకపోతే అవన్నీ బయట పెడతాం. దీపక్ వ్యక్తిత్వం మంచిది కాదని అందరూ చెబుతున్నారు.

గత మూడు నాలుగు రోజులుగా బాధితురాలి తల్లిదండ్రులు అనుభవిస్తున్న బాధ వర్ణణాతీతం. ప్రభుత్వం మీద నమ్మకం లేక న్యాయం చేయమని వారు నన్ను ఆశ్రయించారు. ప్రభుత్వం సరిగ్గా స్పందించి ఉంటే వారు నా దగ్గరకు రావాల్సిన అవసరం ఏముంటుంది?

ఆస్పత్రి యాజమాన్యం కూడా మొదటిరోజు ఈ ఘటనను పక్కదారి పట్టించేందుకు తీవ్ర ప్రయత్నం చేసింది. అంజలి సహచర విద్యార్థులు రోడ్డుమీదకొచ్చి ధర్నా చేస్తే కానీ ప్రభుత్వం, ఆస్పత్రి యాజమాన్యం దిగి రాలేదు. మూడు రోజుల తర్వాత కానీ ఆమె ఆత్మహత్యకు యత్నించిన ఇంజెక్షన్ గురించి ఆస్పత్రి యాజమాన్యం నోరు విప్పలేదు. అంజలి సూసైడ్ నోట్ దొరకనంత వరకు ఈ కేసును నీరు గార్చడానికి దీపక్ చేయని ప్రయత్నం లేదు. మా నాయకుడికి ఈ విషయం తెలియజేయడంతో అంజలి కుటుంబానికి న్యాయం జరిగేదాకా అండగా ఉండాలని ఆదేశించారు. బాధితుల పక్షాన వైయస్సార్‌సీపీ నిలబడుతుంది.

నిందితుడు దీపక్ టీడీపీ కార్యకర్త అని తెలిసింది. ఆయనకు పిల్లనిచ్చిన మామ కూడా రాజమండ్రిలో టీడీపీ నాయకుడని సమాచారం. కాబట్టే ఈ కేసును పోలీసులు నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారా? అనే అనుమానాలు అంజలి తల్లిదండ్రులు వ్యక్తం చేస్తున్నారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ 10 నెలల్లో మహిళల మీద దాడులు, అఘాయిత్యాలు రాష్ట్రంలో నిత్యకృత్యమయ్యాయి. కానీ ఎక్కడా నిందితులకు శిక్ష పడిన దాఖలాలు లేవు.

సీసీ టీవీ ఫుటేజ్‌ను ఆస్పత్రి యాజమాన్యం వెంటనే బయట పెట్టాలి. రూమ్ నెం.801లో ఆమే స్వయంగా ఇంజక్షన్ చేసుకుందా? లేక ఎవరైనా బలవంతంగా ఎక్కించారా అనేది నిర్ధారణ కావాలి. పోలీసుల అదుపులో ఉన్న నిందితుడు దీపక్ నుంచి సేకరించిన వివరాలు అంజలి తల్లిదండ్రులకు తెలియజేయాలి. ఈనెల 23న దీపక్‌పై కేసు నమోదు చేశామని పోలీసులు చెప్పారు. కానీ ఎఫ్ఐఆర్ కాపీ చూస్తే మాత్రం 24వ తేదీ కనిపిస్తోంది. అలాగే ఆస్పత్రి యాజమాన్యంపై కేసు నమోదు చేశారా? లేదా? అన్నది కూడా పోలీసులు చెప్పాలని మార్గాని భరత్ డిమాండ్ చేశారు.

పాస్టర్ ప్రవీణ్ పగడాల చనిపోయి ఐదు రోజులు గడిచినా ఆయనది హత్యా? లేక రోడ్డు ప్రమాదమా? అనేది ఇంతవరకు పోలీసులు నిర్ధారించ లేకపోవడం దారుణం. ప్రభుత్వం వైఫల్యం కొట్టొచ్చినట్టు కనపడుతోంది.

### ఆస్పత్రికి కనీసం బాధ్యత ఉండదా?

అంజలి తల్లిదండ్రులు కూడా మీడియాతో మాట్లాడుతూ.. మాపాప వికాస్ కాలేజీలో చదువుతూ బొల్లినేని కిమ్స్ ఆస్పత్రిలో పని చేస్తోంది. మా పాప కళ్లు తిరిగిపడిపోయిందని ఈనెల 23న సా. 4 గం.కు ఆస్పత్రి నుంచి మాకు ఫొనొచ్చింది. మేము అక్కడికి వెళ్లేసరికి రాత్రి 8 గం. అయింది. అప్పటికే ఆమెను వెంటిలేటర్ మీద ఉంచారు. మేం వెళ్లాక ఐసీయూకు మార్చారు. వైద్యం చేస్తున్నామని చెబుతున్నారే కానీ దేనికి అనేది చెప్పలేదు. స్లో పాయిజన్ ఉంటుందని మర్నాడు ఒక డాక్టర్ చెప్పారు.

మా పాపకు ప్రభుత్వమే న్యాయం చేయాలి. ఈ పరిస్థితి మరే ఇతర అమ్మాయికి రాకూడదు. మా పాప ఆస్పత్రికి ఎలా వచ్చిందో అలాగే తిరిగి ఇంటికి రావాలి. నిందితులను కఠినంగా శిక్షించాలి.

డ్యూటీలో ఉన్న అమ్మాయి పడిపోతే ఆస్పత్రికి బాధ్యత తీసుకోదా? అందుకే ఈ ఘటనలో ఆస్పత్రి యాజమాన్యం పాత్ర కూడా ఉందనే అనుమానం వస్తోంది. ఆస్పత్రి యాజమాన్యం ఇప్పటి వరకు మాతో మాట్లాడలేదు. మాజీ ఎంపీ భరత్ జోక్యం చేసుకున్నాకే వారిలో మార్పు కనిపిస్తోందని అంజలి తల్లిదండ్రులు వెల్లడించారు.



# టీడీపీతోనే బడుగులకు రాజ్యాధికారం

- ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్
- టీడీపీలోనే కార్యకర్తలకు గౌరవం
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పర్యవేక్షణలో పార్టీ మరింత పటిష్టం
- తప్పుడు కేసుల నుంచి కార్యకర్తలకు త్వరలో విముక్తి
- మహానాడులోగా అన్ని పదవుల పంపకం పూర్తి
- పసుపు జెండా రెపరెపలే నా ధ్యేయం... నాకు గ్రూపుల్లేవ్
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- పెనుకొండలో భారీ ఎత్తున 'దేశం' ఆవిర్భావ దినోత్సవం
- పట్టణంలో భారీ ర్యాలీ...రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ

**పెనుకొండ:** టీడీపీ వల్లే బడుగులకు రాజ్యాధికారం సాధ్యమైందని, సూర్య చంద్రులు ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో అన్న ఎన్టీఆర్ జీవించే ఉంటారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. కష్టపడే ప్రతి కార్యకర్తకూ పార్టీ ప్రాధాన్యమిస్తోందన్నారు. దేశంలోనే తొలిసారి కార్యకర్తలకు జీవిత బీమా కల్పించిన పార్టీ కూడా టీడీపీయేనని స్పష్టంచేశారు. 43వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెనుకొండలో మంత్రి సవిత నేతృత్వంలో శనివారం ఘనంగా నిర్వహించారు.

తొలుత పార్టీ కార్యాలయంలో పసుపు జెండాను మంత్రి ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. అనంతరం





నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడారు. సూర్య చంద్రులు ఉన్నంత వరకూ అన్న ఎన్టీఆర్ జీవించే ఉంటారన్నారు. టీడీపీ స్థాపనతోనే బడుగు, బలహీన వర్గాలకు గుర్తింపు లభించిందన్నారు. అన్న ఎన్టీఆర్ ప్రోత్సాహంతో బడుగులు రాజ్యాధికారంలో భాగస్వామ్యయ్యారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు టీడీపీని మరింత పటిష్ట పరిచారన్నారు. ఒకవైపు పార్టీ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ, అభివృద్ధిపథంలో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేలా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.

మంత్రి నారా లోకేశ్ కృషితో టీడీపీ కార్యకర్తలకు ప్రాధాన్యం లభిస్తోందన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తకు రూ.5 లక్షల జీవిత బీమా అందేలా మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకున్నారన్నారు. పేద కార్యకర్తలు అనారోగ్యానికి గురైతే వారికి అండగా ఉంటున్నారన్నారు. కార్యకర్తల బిడ్డల చదువుకు, వివాహాలకు సైతం మంత్ర లోకేశ్ భరోసా ఇస్తున్నారన్నారు. కోటీ 2 లక్షల మంది కార్యకర్తలు సభ్యత్వ నమోదు చేసుకుని, దేశంలోనే అతిపెద్ద రాజకీయ కుటుంబంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు.

### మహానాడులోగా పదవుల పంపకం

మే నెలాఖరులో జరిగే టీడీపీ మహానాడుకు కడప వేదికైందని మంత్రి సవిత వెల్లడించారు. మహానాడులో పార్టీ కమిటీలతో పాటు అనుబంధ కమిటీల పదవులను కూడా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. దీంతో ప్రతి బూత్‌కు నలుగురు యువకులను నియమించనున్నట్లు తెలిపారు. వారికి ఉపాధి అవకాశాలు కూడా పార్టీయే చూసుకుంటు ఒదన్నారు. నామినేటెడ్ పదవులు సైతం భర్తీ చేస్తున్నామన్నారు. పార్టీ కోసం కష్టపడిని కార్యకర్తలకే పదవుల్లో ప్రాధాన్యమిస్తున్నామన్నారు.

### పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి...

ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందజేయాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని మంత్రి సవిత స్పష్టంచేశారు. దీపం పథకం-2కు సంబంధించి క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వాటిని పరిష్కరించి, అర్హులకు పథకం ఫలాలు అందజేయాలని కార్యకర్తలకు మంత్రి సవిత సూచించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారన్నారు. పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచారన్నారు. ఇసుకతో పాటు మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. త్వరలో తల్లికి వందనం, రైతు భరోసా పథకాలను కూడా అమలు చేయబోతు





న్నామన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అందరికీ ఏడాదికి రూ.15 వేలు అందజేస్తామన్నారు.

### గాలి కొచ్చిన పార్టీ గాల్లో కలిసిపోయింది...

ఒక్క ఛాన్సంటూ అధికారంలోకి వచ్చిన జగన్ అసమర్థ పాలనతో ప్రజలు విసిగిపోయి, సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయేకు పట్టం కట్టారని మంత్రి సవిత తెలిపారు. గాల్లో వచ్చిన పార్టీ గాల్లో కలిసిపోయిందని ఎద్దేవా చేశారు. జగన్ సమస్త నిర్ణయాల కారణంగా రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఇరుక్కుపోయిందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సీఎం చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను శ్రీకారం చుడుతున్నారన్నారు.

### కేసుల నుంచి టీడీపీ క్యాడర్‌కు విముక్తి

గత జగన్ ప్రభుత్వం తప్పుడు కేసులను అనేక మంది టీడీపీ నాయకులపై బనాయించిందని మంత్రి సవిత తెలిపారు. తప్పుడు కేసుల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలకు విముక్తి కల్పించడానికి సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. తప్పుడు కేసులు బనాయించబడిన వారు తమ పేర్లు ఇస్తే, సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళతానన్నారు. నీరు-చెట్టు బిల్లులు సైతం త్వరలో మంజూరు చేస్తామని మంత్రి సవిత కార్యకర్తలకు, నాయకులకు భరోసా ఇచ్చారు.

### నాకు గ్రూపుల్లేవ్...

పెనుకొండ నియోజక వర్గంలో 85వేల మందికి పైగా టీడీపీ సభ్యత్వాలు నమోదయ్యాయని, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి ఢోకా లేదని మంత్రి సవిత ధీమా వ్యక్తంచేశారు. పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నట్లు వెల్లడించారు. ఏ సమస్య ఉన్నా తనను నేరుగా సంప్రదించొచ్చునన్నారు. తనకు గ్రూపుల్లేవని, పార్టీ అభివృద్ధే తన ధ్యేయమని మంత్రి సవిత స్పష్టంచేశారు.

### పట్టణంలో భారీ ర్యాలీ..

అంతకుముందు టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంత్రి సవిత నేతృత్వంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఎన్టీఆర్ సర్కిల్ వరకు సాగింది. అక్కడున్న ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి సవిత పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ నాయకులను, కార్యకర్తలను మంత్రి సవిత ఘనంగా సత్కరించారు. కేక్ కట్ చేసి, నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యాకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్లు

- భవిష్యత్ అవసరాలకు తగినట్లు విస్తరణ, నూతన రోడ్లు నిర్మించాలి..
- హెచ్ఆర్‌డీసీఎల్ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా అనుసంధాన (లింక్) రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (హెచ్ఆర్‌డీసీఎల్)



ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు.


అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహ దారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టు కోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.

ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగి పోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడ వద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాస రాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల పవిత్రతను నాశనం చేస్తున్న కూటమి సర్కార్

- విచ్చలవిడిగా మద్యం, మాంసం విక్రయాలు
- 10 నెలల కూటమి పాలనలో వరుస ఘటనలు
- సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తామన్న పవన్ ఏమయ్యారు?
- ఆయన ప్రతిజ్ఞ చేసిన తర్వాతే తిరుమలపై దారుణాలు
- బోటు షికారుపై అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పందించాలి
- ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి



**తిరుపతి:** అంతర్జాతీయ గుర్తింపు ఉన్న తిరుమల పవిత్రత కూటమి ప్రభుత్వంలో మంటగలుస్తోందని మాజీ టీటీడీ బోర్డ్ చైర్మన్, వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి భూమన కరుణాకర్‌రెడ్డి మండిపడ్డారు. తిరుపతి క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పదినెలల కూటమి పాలనలో తిరుమలలో జరుగుతున్న అనాచారాలు శ్రీవారి భక్తుల్లో ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. సనాతన ధర్మాన్ని పరిరక్షించడానికి కంకణం కట్టుకున్నానన్న పవన్ కళ్యాణ్ ఈ దుర్మార్గాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

వైయస్సార్‌సీపీ అధికారంలో ఉండగా చిన్న అంశాలను కూడా భూతద్దంలో చూపించి తిరుమల పవిత్రతను మంట కలిపేశారని చిలువలువలవులుగా ప్రచారం చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు.. అధికారంలోకి వచ్చాక ఇదే తిరుమల కేంద్రంగా వరుసగా అపశృతులు జరుగుతున్నా తమకు సంబంధం లేదన్నట్టే వ్యవహరిస్తున్నారు. పది నెలల పాలనతో తిరుమలను ఏకంగా గంజాయి కేంద్రంగా మార్చేశారు. మద్యం అమ్మకాలు కూడా విచ్చలవిడిగా జరుగుతున్నాయి.

అత్యంత పవిత్రమైన పాపవినాశనం జలాశయంలో బోటు షికారు చేయడంపై అధికారులు భిన్నరకాలుగా స్పందిస్తున్నారు. పైగా అధికారులు పాపవినాశనంలో బోటు షికారు చేసిన వీడియోలను సరదాగా సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుని ఆనందం పొందుతున్నారు.

చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నాయన్న కారణంతో కూంబింగ్ కోసం పాపవినాశనం జలాశయంలో బోట్లను దించడం జరిగిందని వివేక్ అనే అటవీశాఖాధికారి ప్రకటించాడు. ఈ విషయం పత్రికల్లో ప్రచురితం అయ్యింది. ఇది జరిగి ఐదు రోజులైనా ఏరకమైన చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నాయో ఇంతవరకు వివరణ ఇవ్వలేదు. దీనిపై ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కానీ, ఏఈవో కానీ ఇంతవరకు స్పందించలేదు.

అంటే, చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నాయని ప్రభుత్వమే అంగీకరించినట్టు అనుకోవాల్సి వస్తుంది. వివేక్ మీద ప్రభుత్వం కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

ఇంకోపక్క టూరిజం కోసం ట్రయల్ రన్ చేస్తున్నామని అటవీ సిబ్బంది ప్రకటించిన విషయం కూడా అవే పత్రికల్లో వచ్చింది. పవిత్ర జలాశయాన్ని టూరిస్ట్ కేంద్రంగా మార్చాలనే దురాలోచన చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

### తిరుమల అపవిత్రతపై పవన్ కళ్యాణ్ స్పందించరా?

సనాతన ధర్మ పరిరక్షణ కోసం నడుం బిగించానని డప్పు కొట్టుకుంటున్న పవన్ కళ్యాణ్, తాను నిర్వహించే అటవీ శాఖ పరిధిలోకి వచ్చే జలాశయంలో బోటు షికార్లు పేరుతో ఆధ్యాత్మికతకు భంగం కలిగిస్తుంటే ఇంతవరకు ఎందుకు స్పందించడం లేదు? సనాతన ధర్మానికి ముప్పు వాటిల్లితే పరిరక్షించాల్సిన పవన్ కళ్యాణ్, నడుం నొప్పి పేరుతో విశ్రాంతి తీసుకోవడం భావ్యమేనా?

నిషేధం ఉన్నప్పటికీ తిరుమల కొండ మీద మద్యం, మాంసం దొరుకుతున్న ఘటనలు ఇప్పటికే మీడియాలో విస్తృతంగా ప్రసారమయ్యాయి. తాజాగా నిన్న కొండ మీద బాలాజీనగర్‌లో మద్యం పట్టుకున్నామని పోలీసులు మీడియాకు చూపించారు.

ఇటీవలే ఇద్దరు వ్యక్తులు గంజాయి, మద్యం సేవించి హల్ చల్ చేశారు. గెస్ట్ హౌస్‌ల దగ్గర భక్తులను భయభ్రాంతులకు గురిచేశారు. వీరిని పట్టుకోవడానికి ముగ్గురు ఏవీఎస్ఓలు, ఒక సీఐ, నలుగురు పోలీసులు, నలుగురు విజిలెన్స్ సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. దీనికి కూడా ప్రభుత్వం వద్ద కానీ, టీటీడీ నుంచి కానీ సరైన సమాధానం రాలేదు.

15 రోజుల క్రితం ఒక వ్యక్తి తప్పతాగి సాక్షాత్తు వరాహస్వామి ఆలయం ఎదుట నేను లోకల్, నన్ను ఎవరూ ఏమీ చేయలేరు. ఎంత మద్యం కావాలన్నా తీసుకొస్తానంటూ రచ్చ రచ్చ చేశాడు. యాత్రికులు బిర్యానీ తెచ్చుకుని కొండ మీద తినడం సంచలనం సృష్టించింది.

ఇవి కాకుండా కొండ మీద యథేచ్ఛగా గుట్కా, మట్కా, గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని, దొరుకుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. దానికి ఇటీవల చోటుచేసుకున్న ఘటనలే నిదర్శనం. ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఉన్నప్పటికీ ఒక్క నెలరోజుల వ్యవధిలోనే వరుస ఘటనలు జరగడం తిరుమల పవిత్రను ప్రశ్నార్థం చేసేలా ఉన్నాయి.

### తిరుమల ప్రక్షాళన ఇలాగేనా?

తిరుమలను ప్రక్షాళన చేస్తున్నామని పదేపదే చెబుతున్న చంద్రబాబు, ఈ పది నెలల కాలంలో చేసిన ప్రక్షాళన ఇదేనా? మద్యం, చికెన్, గుట్కా, గంజాయి, బిర్యానీలు అమ్మడమే చంద్రబాబు చెప్పే తిరుమల ప్రక్షాళన అనుకోవాలా? పాపవినాశనంలో బోటు షికారుపై చంద్రబాబు ఎందుకు స్పందించడం లేదు?

వైయస్సార్‌సీపీ హయాంలో కొండ మీద అరాచకాలు జరిగాయని చంద్రబాబు విషప్రచారం చేశారు. కానీ ఒక్కదానికి కూడా ఆధారం చూపించలేకపోయారు. కానీ, కూటమి పాలనలో రోజుకో విధంగా తిరుమల పవిత్రతను మంటకలిపేస్తున్నారని ఆధారాలతో సహా దొరికి పోతున్నారు. దానిపైనా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు సరికదా అపవిత్ర సంఘటనలపై భక్తులకు కనీసం సమాధానం కూడా చెప్పడం లేదు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని చంద్రబాబు చేసిన ఆరోపణలను ఇంతవరకు ఆధారాలతో నిరూపించలేకపోయారు. ముంతాజ్ హోటల్‌కి అనుమతిచ్చింది చంద్రబాబు. స్వామీజీలు తిరగ బడితే తప్ప చంద్రబాబు తన నిర్ణయం వెనక్కి తీసుకోలేదు. దానిపైనా మా ప్రభుత్వంపై బురదజల్లాలని చూశారు.

పాపవినాశనంలో బోటు షికారుకి సంబంధించి అటవీ శాఖ అధికారిని సస్పెండ్ చేస్తారో, టీటీడీ ఉన్నతాధికారుల మీద చర్యలు తీసుకుంటారో, మౌనంగా ఉన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాధ్యత తీసుకుంటారో, జరిగిన తప్పుకి క్షమాపణలే చెబుతారో చంద్రబాబు ప్రకటించాలి. తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడాల్సిన ప్రభుత్వమే రోజురోజుకూ దిగజారుస్తున్నారు. ఈ ఘటలన్నీ కూటమి ప్రభుత్వం పతనం అత్యంత వేగవంతంగా జరుగుతోందని చెప్పడానికి సాక్ష్యాలు. తిరుపతిలో సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తామని పవన్ కళ్యాన్ ఏ క్షణాన వీర ప్రతిజ్ఞ చేశాడో ఆ రోజు నుంచే సంఘ వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఇదంతా చూస్తుంటే సనాతన ధర్మం ముసుగులో ఇలాంటి కార్యకలాపాలు చేయిస్తున్నారా అనే అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

నారా లోకేష్ రాసిన రెడ్ బుక్‌తో ఎన్ని దౌర్జన్యాలు, దాడులు జరుగుతున్నాయో చెప్పడానికి నిన్న రాత్రి మురళి ఇంటిపై టీడీపీ నాయకులు జరిపిన దాడి ప్రత్యక్ష సాక్ష్యం. తిరుమతి ఎమ్మెల్యే ఆదేశాలతో పోలీసుల సహకారంతో 30 మంది గూండాలు మురళి ఇంటి మీద దాడి చేసి తలుపులు విరగ్గొట్టి, ఆయనపై ఆయన భార్యపై దాడి చేశారు.

డిజిటల్ న్యూస్ పేపర్

ఆదివారం 30, మార్చి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 30, మార్చి 2025

## లోకేష్ క్రీడాప్రాంగణంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

- జండా ఎగురవేసిన ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ

తాడేపల్లి, మహానాడు: తాడేపల్లిలోని స్థానిక లోకేష్ కళా క్రీడా ప్రాంగణంలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకకు ఏపీ నాటక అకాడమీ చైర్మన్ కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ జెండా ఎగురవేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళి అర్పించారు. గోపాలకృష్ణ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అంతా కష్టపడాలన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో పార్టీ అధినేతలు చంద్రబాబు, లోకేశ్ వెంట ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో లోకేష్ కళా క్రీడాప్రాంగణ కమిటీ సభ్యులు కోగంటి



వెంకటేశ్వరరావు, కొత్తపల్లి నాగేశ్వరరావు, కోగంటి ప్రసాద్, స్థానిక టీడీపీ నేతలు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కుంచనపల్లి గ్రామంలో స్థానిక టీడీపీ కార్యాలయంలోనూ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకకు గుమ్మడి, పార్టీ ముఖ్యులు అమరా సుబ్బారావు, మన్నవ సత్యనారాయణ, శేషు తదితర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## దళిత, బహుజన విద్యార్థుల ప్రాణాలు ప్రమాదంలో పెట్టిన ప్రభుత్వం

- నిఖిల్ మృతి రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యానికి నిదర్శనం
- మాజీ మంత్రి హరీష్‌రావు



సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం నల్లవాగు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి నిఖిల్ మరణం చాలా బాధాకరం. ఈ కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను.

83 మంది గురుకుల విద్యార్థులు చనిపోతే కూడా కనీస దిద్దుబాటు చర్యలు చేపట్టని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి, ఈ మరణం మరొక ఉదాహరణ. చిన్న జ్వరానికే విద్యార్థులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి రావడం శోచనీయం. కాంగ్రెస్ ప్రభుత్వంలో గురుకులాల నిర్వహణ వైఫల్యానికి ఇదొక నిదర్శనం.

ఒక గురుకులంలో 400 మంది విద్యార్థులనే సమర్థవంతంగా చూసుకోలేని ప్రభుత్వం, 2000 మంది ఉండే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్వహణను ఎలా చేయగలదు? గురుకులాల్లో చదువుతున్న దళిత, బహుజన విద్యార్థుల ప్రాణాలను రక్షించే చర్యలు చేపట్టాలని, చనిపోయిన విద్యార్థి నిఖిల్ కుటుంబానికి రూ.15 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని బీఆర్ఎస్ తరపున డిమాండ్ చేస్తున్నాం.

## సంక్షేమ సారధి ఎన్టీఆర్ - అభివృద్ధి ప్రదాత చంద్రబాబు

- తెలుగువారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ఎన్టీఆర్
- కార్యకర్తలే మా బలం.. వారే మా అధినేతలు
- కార్మిక శాఖ మంత్రి సుభాష్
- ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రామచంద్రపురం: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం.. మొదటి గెలుపు ఒక చరిత్ర.. పార్టీ కార్యకర్తలే మా బలం.. వారే మా అధినేతలు వారిత్యాగాలు ఎప్పటికీ మర్చిపోము అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం రామచంద్రపురం నియోజవర్గంలో అంగరంగ వైభవంగా జరిగాయి. తొలుత తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో, ఏడో వార్డులోనూ, అన్న క్యాంటీన్ ఆవరణలో, చప్పిడివారి సావరం, లలితానగర్, పలు వార్డుల్లోనూ ఘనంగా నిర్వహించారు. మంత్రి సుభాష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరితో కలసి కేకు కోసి సంబరాలు చేశారు.



ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేసి ఆనందం పంచుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహనీ యుడు ఎన్టీఆర్ అన్నారు. తెలుగు కళామతల్లి ముద్దు బిడ్డగా, తెలుగు చిత్ర సీమను ఏకచత్రాధిపత్యంగా ఏలుతూ పేదవారికి సంక్షేమ ఫలాలు దక్కాలనే ఆశయంతో తెలుగుదేశం పార్టీ పిలుస్తోంది రా.. కదలిరా అంటూ పార్టీని స్థాపించారు అన్నారు. ముఖ్యమంత్రిగా అప్పట్లోఅప్పట్లో రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలుగుదేశంపార్టీ స్థాపించిన 9 నెలల లోనే అధికారంలోకి వచ్చిన మహా నాయకుడు ఎన్.టి.ఆర్ అన్నారు. పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించాలనే నినాదంతో పార్టీని స్థాపించిన మహనీయుడని కొనియాడారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కోసం శ్రమించిన సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్ రెడ్డి



విజయవాడ, మహానాడు: శ్రీ విశ్వావసు నామ సంవత్సరాది సందర్భంగా రెండు రాష్ట్రాల్లోని తెలుగు ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని, మన సంస్కృతీ సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని జగన్ ఆకాంక్షించారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ విశ్వావసు సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని ఆయన అభిలషించారు. ప్రతి ఇంట్లో, ప్రతి ఒక్కరూ ఉగాది పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని జగన్ తన సందేశంలో ఆకాంక్షించారు

## పట్టుదల గల పసుపు సైన్యమే టీడీపీ బలం

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మహానాడు: పట్టుదల గల పసుపు సైన్యమే టీడీపీ బలమని, పసుపు జెండా అంటే ఒక ఎమోషన్, తెలుగుదేశం అంటే ఒక భరోసా, తెలుగోడికి అండ... పేదోడికి అండా దండా అని టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. టీడీపీ 43 వసంతాల వేడుక శనివారం దర్శి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రాలైన ముండ్లమూరు, వేంపాడు, తాళ్లూరు, మాధవరం, దర్శి పట్టణం, ఎస్సీ కాలనీలలో, పొదిలి రోడ్ లో, శివరాజ్ నగర్ లో, దొనకొండ, కురిచేడు కేంద్రాలలో వేడుకలు జరిగాయి. ఆయా కార్యక్రమాల్లో లక్ష్మి పాల్గొని, మాట్లాడారు.



43 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో విజయాలు చూశాం... మరెన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నాం. ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన పసుపు జెండా మాత్రం దించని నైజం పసుపు సైనికులదని ఆమె అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం అంటే ఒక సంచలనం, ఒక గెలుపు, చరిత్ర అని పేర్కొన్నారు. రాజకీయాలలో రికార్డులు కొట్టిన ఘన చరిత్ర టీడీపీది. తిరగరాయాలన్న అది మనకే సాధ్యం. తెలుగు వారి ఆత్మగౌరవం కోసం పాటుబడిన పార్టీ టీడీపీ. ధైర్యం, గట్టి పట్టుదల పసుపు సైన్యం సొంతమని ఆమె అన్నారు. ఆనాడు దివంగత నందమూరి తారక రామారావు ఇదే రోజు 43 ఏళ్ల క్రితం తెలుగుదేశం పార్టీకి పునాది వేశారు. ఆ ముహూర్త బలం చాలా గొప్పది. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లో అధికారంలోకి వచ్చి తెలుగోడి సత్తా ఢిల్లీ వరకూ తెలిసిందన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిన ఎన్టీఆర్



సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని పలికారని, ఆ సిద్ధాంతంతో పార్టీని స్థాపించారని లక్ష్మి పేర్కొన్నారు.

తొలుత ఆమె ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ శాసన సభ్యుడు నారపుశెట్టి పాపారావు, తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీను, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ముండ్లమూరు, తాళ్లూరు, దొనకొండ, కురిచేడు మండలాల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, నాగులపాటి శివకోటేశ్వరరావు, పిడతల నేమిలయ్య తదితర టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ తెలుగు జాతికి ఆదర్శనీయుడు



సిద్దిపేట: నందమూరి తారక రామారావు తెలుగు జాతికి ఆదర్శనీయులని, కళా రంగం, ప్రజా సేవలో ను ఎన్టీరామారావు చేసిన సేవాలు ఆదర్శమని తెలుగు దేశం సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జ్ పాశికంటి సత్యం అన్నారు. తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భా వ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట భరత్ నగర్ లో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు వెంకన్న, రాములు, అంజయ్య, సత్తయ్య, మల్లేశం, విజయకుమార్ పాల్గొన్నారు.

## రూ.20 వేలు ఆర్థిక సహాయం చేసిన మంత్రి సుభాష్

కె.గంగవరం: ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఇద్దరు వ్యక్తులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించి మరోసారి తన మానవత్వాన్ని సాటి చెప్పారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా కె. గంగవరం మండలం పేకేరు, శివల తదితర గ్రామాల్లో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తకు, అభిమానులకు పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకుల కోరిక మేరకు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేకేరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఏడుకొండలకు రూ.15 వేలు, శివల గ్రామంకు చెందిన మానసిక దివ్యంగుడు పితాని బ్రహ్మం కు రూ.5 వేలు వెరసి మొత్తం రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించారు.

ఒక్క మాటతో ఇరువురికి ఆర్థిక సహాయం అందించిన



మంత్రి సుభాష్‌కి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ పండుగ నేపథ్యంలో ఆర్థిక సాయం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి సుభాష్ సేవా దృక్పథాన్ని ప్రశంసించారు.

## తెలుగుదేశం పార్టీకి శుభాకాంక్షలు

- వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



అమరావతి: "తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కి, నాయకులకు, లక్షలాది మంది కార్యకర్తలు, మద్దతుదారులకు నా హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు. గత 42 ఏళ్లుగా జాతీయ రాజకీయాల్లోనూ, ప్రజా జీవితంలోనూ తెలుగుదేశం పార్టీ ఒక ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. 60 శాతం స్ట్రైక్ రేట్‌తో 10 ఎన్నికల్లో 6 విజయాలతో, టీడీపీ మన దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో అత్యంత విజయవంతమైన ప్రాంతీయ పార్టీగా నిలిచింది.

కేంద్రంలో ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంలో కూడా టిడిపి కీలక పాత్ర పోషించింది, మరే ఇతర ప్రాంతీయ పార్టీకీ ఈ అవకాశం దక్కలేదు. అన్ని సందర్భాల్లోనూ తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశ ప్రయోజ నాల పరిరక్షణ కోసం పనిచేసింది. టిడిపి వ్యవస్థాపకులు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ దేశంలో సంక్షేమం యొక్క చరిత్రను తిరగ రాస్తే... సీబీఎన్ సంక్షేమం మరియు అభివృద్ధి సమ్మిళిత విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నారు.

ఆయన మన దేశంలోని దార్శనిక నాయకులలో ఒకరు. సీబీఎన్ టీడీపీని బలమైన క్యాడర్ ఆధారిత పార్టీగా నిర్మించారు. దీనివల్లే సుదీర్ఘ ప్రయాణంలో కొన్ని పరీక్షా సమయాలను తట్టుకుని దీటుగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ తో పాటు భారతదేశ నిర్మాణంలో టిడిపి మరియు దాని నాయకత్వంమరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తు న్నాను" అని శుభాకాంక్షలు తెలిపారు.

## పేదల వైద్య సేవలకు సహకారం : పద్మారావు గౌడ్

సికింద్రాబాద్: ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ.ఎం.ఆర్.ఎఫ్) ను నిరుపేదల వైద్యానికి ఉపకరించేలా కృషి చేశామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన 60 మంది రోగులకు సీ.ఎం.ఆర్.ఎఫ్. ద్వారా మంజూరైన చెక్కులను సీతాఫల్మండి లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ శనివారం అందించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన భారంగా మారిన దశలో



వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని పద్మారావు గౌడ్ అన్నారు. ప్రజలు అత్యవసర సందర్భాల్లో సితాఫలమండీ లోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు. వైద్య సేవలకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తున్నాని పేర్కొన్నారు. కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, రాసురి సునీత, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, బీ.ఆర్.ఎస్. నేతలు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 60 మందికి సుమారుగా రూ.25 లక్షల విలువజేసే చెక్కులను ఈ సందర్భంగా అందించారు.

## ఒవైసీ సహా ఎవరు అడ్డుపడ్డా.. వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు ఆగదు

మొదటి పేజీ తరువాయి..

పనిచేస్తోందన్నారు.వక్ఫ్‌బోర్డు బిల్లుపై దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోం దన్నారు. ఒవైసీసహా కుహానా లౌకిక వాదులు ఎంత అడ్డుకున్నా పార్లమెంట్‌లో అతి త్వరలోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆమోదం పొందుతుందని స్పష్టం చేశారు. దేశం ప్రజల కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణ యాలు తీసుకునేందుకు వెనుకాడబోదని ఉద్ఘాటించారు. కరీంనగర్‌లోని జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లోని న్యాయ వాదుల డిజిటల్ లైబ్రరీ కోసం బండి సంజయ్ రూ.15 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదు లంతా బండి సంజయ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బార్ అసోసి యేషన్ అధ్యక్షులు రాజ్ కుమార్, కార్యదర్శి బేతి మహేందర్, బాస సత్యనారాయణ, కోమాల ఆంజనేయులు తదితరులు హాజరై ప్రసంగించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ ఏమన్నారంటే...

ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసి కేసులు ఎదుర్కొన్న. 109 కేసులు నాపై ఉన్నాయి. పలుమార్లు జైలుకు పోయిన. ప్రతిసారి నన్ను కాపాడుతోంది న్యాయవాదులే. వారి సంక్షేమం కోసం అన్ని విధాలా సహకరిస్తా. న్యాయవాదుల కాన్ఫరెన్స్ కోసం సీఎస్సార్ ఫండ్స్ నుండి మరో రూ.50 లక్షల సాయం చేసేందుకు నావంతు క్రుషి చేస్తా..వక్ఫ్ బోర్డు బిల్లుపై మజ్లిస్ నేత ఒవైసీ అడ్డగోలుగా మాట్లాడుతున్నడు. దేశమంతా వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు పలుకుతున్నరు. ఒవైసీలాంటి ఎంత మంది వచ్చినా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు. పార్లమెంట్ లో ఆమోదించి తీరుతాం. ఈ దేశ ప్రజల ఆస్తిపాస్తులు కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై అందరి అభిప్రాయాలు తీసుకున్నాం. దేశమంతా తిరిగి అభిప్రాయాలను సేకరించాం. పార్లమెంట్ సంఘం సమావేశమై నివేదిక కూడా సమర్పించింది. అతి త్వరలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందడం తథ్యం. మతం కోణంలో ఆలోచించి దీనిని అడ్డుకోవడం సరికాదు. అలాంటి వారిపై ప్రజలు తిరగబడే ప్రమాదం ఉంది.

వక్ఫ్ బోర్డు పేరు తీరుతో పేదలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో నాకు తెలుసు. ఈ కరీంనగర్ లోనే ఓ పేద వ్యక్తి తరతరాల నుండి ఇంటిని నిర్మించుకున్నరు. వాళ్ల తాత, ముత్తాతలు ఆ ఇంట్లోనే ఉంటున్నారు. కానీ వక్ఫ్ బోర్డు స్థలమని చెప్పి అనుమతులన్నీ రద్దు చేసి ఇబ్బంది పాల్జేశారు. ఇలాంటివి దేశవ్యాప్తంగా ఉన్నాయి.

అందుకే దేశ ప్రజలను, ఆస్తిపాస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సవరణ బిల్లు రూపొందించాం. దీనిని మతం కోణంలో చూపి రెచ్చగొట్టాలని కుహానా లౌకిక వాదులు చూస్తున్నారు. ఒవైసీ సహా కుహానా లౌకిక వాదులు ఎవరు అడ్డుకున్నా ఈ బిల్లు ఆగదు... దేశ శ్రేయస్సు కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉంది.

## టీడీపీ అంటే తెలుగువారి ఆత్మగౌరవం!

- ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ళ, మహానాడు: పల్నాడు జిల్లా, పిడుగురాళ్లలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో టీడీపీ జెండాను ఆవిష్కరించారు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేశారు అనంతరం ఎరపతినేని మాట్లాడు తెలుగువారి ఆత్మగౌరవం నుంచి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. టీడీపీ లేకుండా చేయాలని చాలామంది చూశారని కాని వారే కాలగర్భంలో కలిసి పోయారన్నారు. బడుగు బలహీన, పేద వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించింది టీడీపీ అన్నారు.



డిజిటల్ న్యూస్ పేపర్

ఆదివారం 30, మార్చి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



06

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 30, మార్చి 2025

## తెనాలిలో ఎడ్ల బల, పశుపాల ప్రదర్శన

**తెనాలి, మహానాడు:** తెనాలిలో ప్రారంభమైన ఒంగోలు జాతి జాతీయ స్థాయి ఎడ్ల బల, పశుపాల ప్రదర్శన కార్యక్రమానికి పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు, మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళ కమిషన్ మాజీ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి, తదితరులు పాల్గొన్నారు.







## సూర్యచంద్రులున్నంత కాలం తెలుగుదేశం జెండా ఉంటుంది

- నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం జెండాను భుజస్కంధాలపై మోస్తున్న కార్యకర్తలే నిజమైన దేవుళ్లు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ:** నలభై మూడేళ్లు ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తట్టుకుని ఆనాడు స్వర్గీయ ఎన్టీఆర్ ఎగరేసిన జెండా ఇప్పటికీ సగర్వంగా ఎగురుతూనే ఉందన్నారు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య . టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎన్టీఆర్ జిల్లా నందిగామ టౌన్ పలు (13,10,7) వార్డులలో మరియు రైతు పేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేశారు.

అనంతరం పార్టీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు అలానే మాజీ మంత్రి తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా కూటమి నేతలతో కలసి తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అంటే పేదలకు ఓ భరోసా. కడుపు నిండా తిండికి కట్టుకోవడానికి గుడ్డకి.. ఉండటానికి ఇంటికి చింత పడాల్సిన అవసరం లేనంత ధైర్యం పేదలకు ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు.

## ‘ఎక్స్’ను అమ్మేసిన మస్క్

ప్రపంచ కుబేరుడు, ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ ‘ఎక్స్’ (ట్విట్టర్)ను విక్రయించినట్టు ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్‌లో మస్క్ పోస్ట్ చేశారు. ప్రస్తుతం ‘ఎక్స్’కు 600 మిలియన్ల మంది యూజర్లు ఉన్నారు. మస్క్ ఏఐ స్టార్టప్ కంపెనీ ‘ఎక్స్ ఏఐ’కు విక్రయించారు. మొత్తం 33 బిలియన్ డాలర్ల (రూ. 2.80 లక్షల కోట్లు)కు ఎక్స్‌ను అమ్మినట్లు, దీంతో ప్రస్తుతం ‘ఎక్స్



ఏఐ’ విలువను 80 బిలియన్ డాలర్లుగా మస్క్ పేర్కొన్నారు. అధునాత ఏఐ టెక్నాలజీని ‘ఎక్స్’కు అనుసంధానం చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని మస్క్ తన పోస్టులో పేర్కొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర పథకాలు అందరికీ అందేలా చూడాలి

- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

**కొండపల్లి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ సక్రమంగా అందేలా చూడాలని ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి ఖిల్లాలో రెండవ జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో పాల్గొన్న సత్యకుమార్, జిల్లాలో అభివృద్ధి పనుల పురోగతి గురించి అధికారుల నుంచి వివరాలు




తెలుసుకున్నారు. రాష్ట్ర రాజధాని ప్రాంతం జిల్లాలో భాగమైనందున వివిధ పరిశ్రమలు విస్తారంగా వచ్చే అవకాశం ఉంది. వాటికి అవసరమైన స్థలం, అనుమతులు వంటి వాటిపై ప్రణాళికలను అధికారులు సిద్ధం చేసుకోవాలి. పర్యాటకం, వ్యవసాయం, విద్య, వైద్యంతోపాటు, స్థిరాస్తి రంగంలో పెట్టుబడులు, పరిశ్ర మలు వచ్చేలా ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఆంధ్రప్రదేశ్ చారిత్రక, వారసత్వాన్ని ప్రతిబింబించే కొండపల్లి కోటను, కొయ్యబొమ్మలను పరిశీలించారు. కోటను పర్యాటక పరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.





విశాఖలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నివాసంలో పాత మిత్రులతో కలిసిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు. చిత్రంలో బీజేపీఎల్పీ నేత విష్ణుకుమార్‌రాజు కూడా ఉన్నారు.



## అంబరాన్నంటిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ సంబరాలు

**రామచంద్రపురం:** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని ఎగరవేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.

స్వర్గీయ ఎన్టీఆర్చే తుల మీదుగా పార్టీ ఆవిర్భవించి, దార్శికనేత, స్వర్ణాంధ్ర రథసారథి, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో తీర్చు దిద్దుకుని జాతీయస్థాయిలో విరాజిల్లుతున్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ నేతలకు, కార్యకర్తలకు, అభిమానులకు మంత్రి సుభాష్ శుభా కాంక్షలు తెలియజేశారు. పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. పలువురు పార్టీ సీనియర్ నాయకులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

## సామాజిక న్యాయం టీడీపీతోనే సాధ్యం

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**బుచ్చిరెడ్డి పాళెం, మహానాడు:** తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం దివంగత ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపిస్తే.. తెలుగు ప్రజల ప్రతిభకు విశ్వవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుచ్చిరెడ్డి పాళెం చెన్నూరు రోడ్డులోని మర్రి చెట్ల సెంటర్ వద్ద ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పద్మావతి కల్యాణ మండపంలో నిర్వహించిన పార్టీ 43 వ ఆవిర్భావ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణంలో 43 ఏళ్లుగా పార్టీ జెండా మోసి టీడీపీ కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలిచిన సుబ్బారెడ్డి, బషీర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లో అధికారంలోనికి



రావడం దేశ రాజకీయ చరిత్రలోనే ఒక అరుదైన ఘట్టంగా అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్ళలో అమలు చేస్తూ తెలుగునాట సామాజిక విప్లవానికి తెలుగుదేశం పార్టీ నాంది పలికిందన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రూరల్, అర్బన్ అధ్యక్షులు బత్తుల హరికృష్ణ, ఎంవి శేషయ్య, మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, కౌన్సిలర్ తాళ్ల వైష్ణవి, టీడీపీ సీనియర్ నాయకులు వింజం రామానాయుడు, ఏటూరి శివరామ కృష్ణారెడ్డి, టంగుటూరు మల్లారెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్టీఐ యాక్టివిస్ట్‌లు, టౌన్ ప్లానింగ్ వాళ్ళు డబ్బులు పంచుకుంటున్నారు

- ఇలా చేస్తే అష్ట దరిద్రాలు పట్టుకుంటాయి...
- ఇళ్ల నిర్మాణానికి ప్రోత్స హించాలి.. తప్ప అడ్డుకోవద్దు
- 1000 అబద్ధాలు ఆడైనా ఇల్లు కట్టుకోవచ్చు..
- ఇల్లు.. అనేది అందరి కల
- కొంతమంది బ్లాక్ మెయిలర్స్ లా మారుతున్నారు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వాఖ్యలు

**విశాఖపట్నం, మహానాడు:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక శాసన సభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. గాజువాక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పార్టీ నేతల సమావేశంలో మాట్లాడిన ఒక అంశం చాలా కీలకమైనదిగా భావించవచ్చు. గాజువాక ప్రాంతంలో గృహ నిర్మాణదారుల నుండి కొందరు డబ్బు వసూలు చేస్తున్నారన్న అంశంపై లోతుగా విశ్లేషించారు. ఒక పెళ్లి చేయడానికి 100 అబద్ధాలు అయినా ఆడొచ్చు.. అంటారు. కానీ ఒక ఇల్లు కట్టడానికి 1000 అబద్ధాలైన ఆడొచ్చు అని ఆయన చెప్పుకొచ్చారు.

పల్లా ఏమన్నారంటే... ఆర్టీఐ యాక్టివిస్ట్ లు అంటారు కదా .. కోర్టుల్లో వేసి.. టౌన్ ప్లానింగ్ వాళ్ళతో టై అప్ అయ్యి నిర్మాణాలను చేయకుండా అడ్డుకుంటున్నారు. వాళ్ళు.. వాళ్ళు డబ్బులు పంచు




కుంటున్నారు. ఆర్టీఐ వాడికి..టౌన్ ప్లానింగ్ వాళ్ళకి..ఎమ్మార్వో ఆఫీస్ వాళ్ళకి డబ్బులు ఇవ్వాలి. అందరికీ అన్నీ తెలుసు.. కానీ డబ్బులు వచ్చే సరికి హ్యాపీగా ఉంటున్నారు. బ్లాక్ మెయిలర్స్ కింద సమాజం తయారయిపోతుంది. దీనిని కూడా మనం ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది. ఇకపోతే కొంతమంది వాట్సాప్ లో కాగితాలు పెడుతున్నారు. వాళ్ళ పనేమిటంటే డబ్బులు దండుకోవడమే.. ఒక ఇళ్ళు కట్టేటప్పుడు కానీ ఎవరైనా డబ్బులు తీసుకుంటే.. అది రాజకీయ నాయకులు కావచ్చు.. సమాజాన్ని ఉద్ధరిస్తామని పేపర్లు పెట్టుకున్న వాళ్ళు కావచ్చు..

బాధ్యతగా ఉద్యోగం చేస్తున్న అధికారి కావచ్చు.. ఎవరైనా సరే ఇళ్ళు కడుతున్నపుడు డబ్బులు దండితే అష్ట దరిద్రాలు వాళ్ళ నెత్తి మీద కొచ్చి కూర్చుంటాయి. ఇది నిజం.. ఎందుకు చెబుతున్నానంటే. 100 అబద్ధాలు ఆడైనా.. పెళ్ళి చెయ్యమన్నారు.. కానీ 1000 అబద్ధాలు ఆడి అయినా ఇళ్ళు కట్టమన్నారు. ఎందుకంటే అది చాలా మహత్తర కార్యం.. ఇళ్లు కట్టాలంటే చాలా కష్టం.. సొంత ఇల్లు అనేది ప్రతీ ఒక్కరి కల.. వాడి కష్టాన్ని మనం ఆసరాగా తీసుకుని డబ్బులు దండుకున్నారంటే అది ఊరికే పోదు.. ఈ మాటలు వూరికే పోతాయని అనుకోవద్దు ఎవరూ కూడా... నిజమైన పేదవాడు.. డబ్బున్న వాడు.. డబ్బు లేని వాడు.. ఇవేవీ కాదు.. అది పాపమే! ఇళ్లు కట్టుకుంటే కట్టుకోనివ్వండి.. దానిని మనం ప్రోత్సహించాలి తప్ప ప్రతిబంధకాలుగా మారకూడదు.. అని ఉద్బోధించారు.

## తెలుగుదేశం పార్టీకి బలం, బలగం కార్యకర్తలే...

- “నాయుడు డే”ని ప్రకటించిన అమెరికాలోని ఇల్లినాయిస్ గవర్నర్ జిమ్ ఎడ్గార్
- అలుపెరగని నాయకుడు చంద్రబాబుకి వయసు కేవలం నంబరే
- హైటెక్ సిటీ, ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణాలు విజనరీ లీడర్ బాబు చలువే
- 2047 విజన్‌కు అమరావతి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తుంది
- ప్రజాసేవలో తండ్రికి తగ్గ తనయుడు, తాతకు తగ్గ మనవడు లోకేష్
- అవమానాలు, సంక్షోభాలెన్నొచ్చినా పసుపుజెండా రెపరెపలు
- పేదరిక నిర్మూలన, తలసరి ఆదాయం పెంపు లక్ష్యంగా ఉగాదికి పీ4 విధానం
- పొలిట్ బ్యూరో సభ్యురాలు, హెూంమంత్రి అనిత

**అమరావతి, మహానాడు:** తెలుగుదేశం పార్టీకి బలం, బలగం కార్యకర్తలేనని హెూంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. అవమానాలు, సంక్షోభాలెన్నొచ్చినా పసుపుజెండా రెపరెపలాడుతూనే ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో 43వ టీడీపీ ఆవిర్భావ వేడుకలకు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు అనిత హాజరయ్యారు. అనంతరం ఆమె ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రజలకు 2047 నాటికి ఏం కావాలి.. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రాభివృద్ధి ఎలా జరగాలి అని ప్రణాళికలు వేసుకుంటూ ప్రతి ఒక్కరి భవిష్యత్ మార్చే దిశగా శ్రద్ధగా రాసుకుంటున్నవ్యక్తి చంద్రబాబు అన్నారు.

మనకు ఏం కావాలో ఆలోచిస్తూ ఏజ్ ఈజ్ జస్ట్ ఏ నంబర్ అంటూ నడిపిస్తున్న నాయకుడు చంద్రబాబు అని చెప్పారు. “నేను కమ్యూనిస్టునో.. సోషలిస్టునో.. క్యాపిటలిస్టునో కాను.. ప్రజల మేలు కోరే హ్యూమనిస్టును” అని ఆనాడు ఎన్టీఆర్ చెబితే.. ఆ మాటలను తు.చ తప్పకుండా పాటిస్తూ.. ఆయన ఆశయాలను ముందుకు తీసు కెళ్తున్న చంద్రబాబు తనకి తండ్రి సమానులన్నారు. అమెరికాలోని ఇల్లినాయిస్ గవర్నర్ జిమ్ ఎడ్గార్ చంద్రబాబు దార్శనికతకు నిదర్శనంగా “నాయుడు డే”ని ప్రకటించిన విషయాన్ని హెూంమంత్రి గుర్తుచేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్-2020 అన్నప్పుడు నవ్వారు.. ఇప్పుడు ఫలాలను కళ్లారా చూస్తున్నారన్నారు. హైటెక్ సిటీ, ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణాలు సహా హైదరాబాద్ అభివృద్ధి విజనరీ లీడర్ బాబు చలువేనన్నారు. పేదరిక నిర్మూలన , తలసరి ఆదాయం పెంపు లక్ష్యంగా పీ4 విధానాన్ని ఉగాది



సందర్భంగా ప్రారంభించబోతున్నారని హెూంమంత్రి పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్- 2047 కు అమరావతి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలవడం ఖాయమని తెలిపారు. తరాలు మారినా చరిత్రలో అమరావతి పేరు వినగానే చంద్రబాబే గుర్తొచ్చేలా అభివృద్ధి చేసి చూపుతారన్నారు.

2020 విజన్ గురించి మాట్లాడుకునే సమయానికి తానొక







సాధారణ స్టూడెంట్ అని.. ఆ కల తీరే సమయానికి మహిళా అధ్యక్షురాలిగా చంద్రబాబు పక్కన కూర్చునే స్థాయికి ఎదిగానన్నారు. అదే చంద్రబాబు దార్శనికతకు ఉదాహరణ అన్నారు. ప్రతిపక్షమైనా, అధికారంలో ఉన్నా ప్రతి క్షణం ప్రజలకోసమే తపించే వ్యక్తి సీఎం చంద్రబాబు అన్నారు. కసరత్తు చేసి ప్రణాళికతో వెళ్లినా తన శాఖలపై సమీక్షలో చేర్చని అంశాలను సైతం ప్రశ్నించగల సూక్ష్మరంధ్రాన్వేషి చంద్రబాబు అన్నారు.

ఒక ప్రాణం కాపాడేందుకు సొంత ఖర్చుతో గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి గుండె మార్పిడి చేయించిన నారా లోకేష్.. తండ్రికి తగ్గ తనయుడు, తాతకు తగ్గ మనవడు అని నిరూపించుకున్నారని హెూంమంత్రి పేర్కొన్నారు. తన రాజకీయ అనుభవం 12 ఏళ్లు అని.. 43 ఏళ్ల టీడీపీ ప్రయాణంలో పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన నాయకులు, కార్యకర్తలకు పాదాభివందనం చేస్తున్నానన్నారు. తెలుగుదేశం పార్టీ కష్టనష్టాల్లో అండగా నిలిచేవారున్నంత కాలం పార్టీకి తిరుగులేదని హెూంమంత్రి అనిత వెల్లడించారు. చంద్రబాబు జైలుకెళ్లినపుడు రోడ్లపైకి వచ్చి తెగువతో పోరాడిన పార్టీ శ్రేణుల రుణం తీర్చుకోలేదన్నారు.

జై తెలుగుదేశం నినాదం వింటే నీతి, నిజాయితీపరుల గుండెలు ఉప్పొంగుతాయన్నారు. అవినీతిపరులు, అవినీతిమయమైన పార్టీలకు ఆ నినాదం వింటే గుండెల్లో రైళ్లు పరిగెడతాయి అన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం ఆనాడు ఎన్టీఆర్ పెట్టిన పార్టీ తెలుగుదేశం అన్నారు. రాజకీయ పార్టీలకు మానవత్వాన్ని అలవరిచిన నాయకులు ఎన్టీఆర్, చంద్రబాబు, లోకేశ్ అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా తండ్రి స్థానంలో నిలబడి ప్రతి తెలుగువాడికి నేనున్నాను అని భరోసా ఇస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్నో ఒడిదుడుకులు, విమర్శలు ఎదురైనా చిరునవ్వే సమాధానంగా పార్టీ గురించి, ప్రజల గురించి కార్యకర్తలు, నాయకుల గురించి ఆలోచించే ఏకైక నాయకుడు చంద్రబాబేనని హెూంమంత్రి అనిత స్పష్టం చేశారు.

డిజిటల్ న్యూస్ పేపర్

ఆదివారం 30, మార్చి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



# అన్నివర్గాలు జరుపుకొనే పండుగ
# టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

- టెలీకాన్ఫరెన్స్‌లో పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి, మహానాడు:** తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలుస్తున్న ప్రజానికానికి, అభిమానులకు నా ధన్యవాదాలు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం కార్యకర్తలు, నేతలతో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. వివిధ వర్గాల ప్రజలు రకరకాల పండుగలు జరుపుకుంటారు. కానీ అన్నివర్గాల వారు జరుపుకొనే పండుగ టీడీపీ ఆవిర్భావ దినోత్సవం. తెలుగుదేశం పార్టీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది.

నాలుగు దశాబ్దాలుగా పార్టీతో నడుస్తున్న నాయకులు, కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. ఏ పార్టీకి లేనటువంటి సిద్ధాంతాలతో మనం ముందుకెళ్తున్నాం. పదవులు, అధికారం కోసం కాకుండా తెలుగుజాతిని అన్ని విధాలా ముందుంచాలన్న లక్ష్యంతో ప్రజలే ముందు అనే విధంగా పని చేస్తున్నాం.

తెలుగుదేశం పార్టీ ప్రజల కష్టాల నుంచి ఆవిర్భవించింది. ఆత్మగౌరవ నినాదంతో ఎన్టీఆర్ ముందుకెళ్లారు. నేను ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిచాను. రోజురోజుకూ టీడీపీ బలోపేతమవడానికి కార్యకర్తలే కారణం. పసుపు జెండా అంటే ఒక స్ఫూర్తి. టీడీపీ ఆవిర్భావం ముందు, ఆ తర్వాత అన్న విధంగా తెలుగుజాతిని చూడాలి. సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చి వెనకబడిన వర్గాలకు అండగా నిలబడ్డాం.

ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పేదలకు రూ.2లకే కిలో బియ్యం, పెన్షన్, జనాతా వస్త్రాలు, పక్కా ఇల్లు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారు.

దేశంలో సంక్షేమ యుగాన్ని తీసుకొచ్చింది ఎన్టీఆరే. తెలంగాణ ప్రాంతంలో పటేల్ పట్వారీ వ్యవస్థను నిర్మూలించడంతో పాటు మహిళలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, ఆస్తిలో వాటా హక్కు కల్పించింది టీడీపీ. టెక్నాలజీని అందిపుచ్చుకుని అవకాశాలు సృష్టించాం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాం. తెలుగుదేశం పార్టీ ప్రాంతీయ పార్టీగా ఉండి జాతీయ స్థాయిలో కీలక పాత్ర పోషించింది. ఇది మన తెలుగుజాతికి గర్వకారణం. 43 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లు, సవాళ్లను దీటుగా ఎదుర్కొని నిలబడ్డామంటే దీనికి కార్యకర్తల త్యాగాలు, పోరాటేలా కారణం. 2019 తర్వాత దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, బెదిరిపులు, అరెస్టులు వంటి చర్యలతో భయోత్పాతం సృష్టించిన కార్యకర్తలు జెండా వదల్లేదు.

గొంతుపై కత్తిపెట్టి చంపుతామన్నా జై తెలుగుదేశం అని ప్రాణాలు



వదిలారంటే...అలాంటి కార్యకర్తలు ఉండటం పార్టీకే గర్వకారణం. 43 ఏళ్ల చరిత్రలో ఎంతో మంది నాయకులను పోగొట్టుకున్నాం. పరిటాల రవి, ఎర్రన్నాయుడు, లాల్ జాన్ బాషా, బాలయోగి, కోడెల శివప్రసాద్ లాంటి గొప్ప నాయకులను కోల్పోయాం. త్యాగాలు, పోరాటాలు టీడీపీకి కొత్తకాదు. ఏం చేసినా రాష్ట్రం కోసం, ప్రజల అభివృద్ధి కోసమే పార్టీ కేడర్ నిలబడ్డారు. ఈ సారి మహానాడును కడపలో నిర్వహించబోతున్నాం.

పేదలకు అండగా నిలవాలని ఎన్టీఆర్ ఎప్పుడూ అంటుండేవారు. ఆ ఆశయ సాధనలో భాగంగానే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఆర్థికంగా బాగున్నవారు అట్టడుగున ఉన్నవారికి సహకారం అందించి పైకి తీసుకురావడం.

కోటి సభ్యత్వాలు అనేది అసాధారణ రికార్డ్. పార్టీ సభ్యత్వం ద్వారా రూ.5 లక్షల ప్రమాద బీమా ద్వారా కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తున్నాం. కార్యకర్తలకు ఆవిర్భావ శుభాకాకంక్షలు తెలపడమే కాదు..వారికి జన్మంతా రుణపడి ఉంటాను. పార్టీ కుటుంబ పెద్దగా అండగా ఉంటా. కార్యకర్తలే టీడీపీకి శ్రీరామరక్ష. తెలుగుదేశం బలోపేతం అవ్వడం అంటే రాష్ట్రానికి మంచి జరగడమే.

# బడుగుల కోసం పుట్టిన పార్టీ టీడీపీ

- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

**గుంటూరు, మహానాడు:**

బలహీనవర్గాలు తరతరాలుగా అనగదొక్కబడుతుంటే, వారి అభ్యున్నతికి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ మగ్గిపోతున్న నిర్భాగ్యులకు, నిరాశ్రయులకు అండగా పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ. తెలుగు భాష, తెలుగు సంస్కృతి అఖండ దీపంలా వెలిగిపోవాలని పరితపించిన నాయకులు ఎన్టీఆర్ అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని



చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఇక్కడి తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం జరిగిన 43వ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడారు.

ఆంధ్రుల ఆత్మ అభిమానం కోసం ఎలా ఎన్టీఆర్ గారు పోరాడారో! అలాగే తెలుగుజాతి ఈ రోజున ఆత్మవిశ్వాసంతో విజనరీతో నారా చంద్రబాబునాయుడు నడిపించగలుగుతున్నారన్నారు. తొలుత కార్యాలయ ఆవరణలో టీడీపీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం అందరితో కలిసి మంత్రి కేక్ కట్ చేశారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, గల్లా మాధవి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్, మైనార్టీ సెల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని, టిడిపి నాయకులు హరిబాబు, కనపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### నల్లపాడు చెరువు కేంద్ర మంత్రి పరిశీలన

స్థానిక ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులుతో కలిసి మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం నల్లపాడు చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ చెరువులో 93 ఎకరాలను 30-40 ఏళ్లుగా పూడికలు తీయకపోవడం వల్ల పూడుకు పోయింది. డ్రైనేజ్ సమస్యలు, భూములు ఆక్రమించిన వెంచర్ల సమస్యలు ఉన్నాయి. పూడికలు తీయించి, ప్రభుత్వం తరఫున పనులు చేయించి



రూ. 10-12 కోట్లు నిధులు సమకూరుతాయి. తద్వారా ప్లేగ్రౌండ్, వాటర్ సోర్సెస్ పెంచాలని స్థానికులు కోరుతున్నారు. నెక్స్ట్ ప్రాజెక్ట్ లో ఈ సమస్యను కచ్చితంగా టేకప్ చేస్తామని భరోసా ఇస్తున్నాం.

కచ్చితంగా ఇక్కడ డెవలప్ చేసి స్థానిక సమస్యలు తీర్చి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తాం. ఇక్కడున్న 93 ఎకరాల్లో సుమారు 4.50 ఎకరాలు దళితులు సాగు చేసుకుంటున్నారు. ముందుగా సర్వే చేపట్టిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటాం. వాగు పోరంబోకులను 2019 - 24 మధ్య ఎవరికి బలం ఉంటే వాళ్ళు ఇష్టం వచ్చినట్లు ఆక్రమించుకున్నారు. కచ్చితంగా ప్రజలకు ఉపయోగపడేలా చేస్తాం. ఈ పరిశీలనలో జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు, సిటీ ప్లానర్ రాంబాబు, కార్పొరేటర్ చల్లా రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో పెట్టుకున్న పార్టీ టీడీపీ

- ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**వినుకొండ, మహానాడు:** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసన సభ్యుడు జీవీ ఆంజనేయులు పార్టీ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా వినుకొండ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో "అన్న" నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అన్న నందమూరి తారకరామారావు దివ్య ఆశీస్సులతో ఆవిర్భవించిన టీడీపీ దేదీప్యమానంగా వెలుగుతోందని అందుకు పార్టీ కార్యకర్తల తిరుగులేని పోరాటాలు, త్యాగాలే కారణమన్నారు. 43 వెళ్ళగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.


రూ. 2కే కిలో బియ్యం, పేదలకు పక్కా ఇల్లు, మహిళలకు ఆస్తి హక్కు, పెన్షన్ లాంటి అనేక సంక్షేమ పథకాలు, విప్లవాత్మక సంస్కరణలు టీడీపీ ప్రభుత్వంలోనే జరిగాయని అన్నారు.



కార్యక్రమంలో మాజీ శాసన సభ్యుడు మక్కెన మల్లికార్జున రావు, కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాగర్‌లో పర్యాటక అభివృద్ధికి రూ.25 కోట్లు

- బౌద్ధ వారసత్వం, సాంస్కృతిక చిహ్నాలను సుసంపన్నమే లక్ష్యం
- 'స్వదేశ్ దర్శన్ 2.0' కింద కేంద్ర నిధుల మంజూరు
- నరసరావుపేట ఎంపీ కృష్ణదేవరాయలు కృషితో ముందడుగు



**మాచర్ల, మహానాడు:** పల్నాడులోని మాచర్ల నియోజకవర్గంలో పర్యాటక కేంద్రంగా ఉన్న నాగార్జునసాగర్‌లో బౌద్ధ వారసత్వం, సాంస్కృతిక చిహ్నాలను సుసంపన్నం చేస్తూ పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కేంద్ర ప్రభుత్వంలోని.. స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద 'ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్‌మెంట్' అనే ఉప పథకం కింద నాగార్జున సాగర్‌కు రూ. 25కోట్లు మంజూరు చేస్తూ,అనుమతులను ఇస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఒకవైపు నాగార్జునసాగర్ అందాలతో, బౌద్ధ క్షేత్ర చిహ్నాలతో సాగర్ ప్రాంతం పర్యాటకులకు మంచి అనుభూతిని కలిగిస్తూ ఉంది, ఈ ప్రాంతాన్ని మరింత పర్యాటక విధంగా అభివృద్ధి జరగాలని, నిధులు మంజూరు చేయాలని.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ డైరెక్టరేట్ ముందు వివరణాత్మక ప్రదర్శనను అందించింది. ఈ అభ్యర్థన మేరకు కేంద్ర పర్యవేక్షణ కమిటీ ఈ ప్రాజెక్టును ఆమోదించింది.

ఈ పథకం కింద నాగార్జున సాగర్ ప్రాంతంలో బౌద్ధ నేపథ్య ఉద్యానవనాలు, బౌద్ధ చిహ్నాల కోసం కేంద్రం అభివృద్ధి, రెస్టారెంట్లు, కంపార్ట్‌మెంట్‌లతో బయో-టాయిలెట్లు, సీసీ టీవీ, నిఘా వ్యవస్థ అభివృద్ధి, వెబ్‌సైట్ అభివృద్ధి, ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫారమ్, 3డీ హోలోగ్రామ్ సిస్టమ్, లైవ్ ఇంటరాక్టివ్ టచ్ పట్టిక, శిక్షణలు, సెన్సిటైజేషన్ వర్క్‌షాప్‌లు, గ్రీన్ పార్క్ లు వంటివి అభివృద్ధి చేస్తారు.

ఈ పథకాన్ని ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు నిర్వహిస్తారు. సంవత్సరకాలంలోనే ఈ ప్రాజెక్టును పూర్తిచేయాలన్న కాల పరిమితిని నిర్ణయించారు. పర్యాటక విభాగం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసే ఈ పథకాన్ని బౌద్ధ ఆనవాళ్లకు ప్రతీకగా ఉన్న నాగార్జునసాగర్ ప్రాంతానికి వర్తింపచేయాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సంబంధిత అధికారుల ద్వారా ప్రతిపాదనను పంపించారు. నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించారు. ఫలితంగా నేడు రూ. 25 కోట్లు మంజూరు అవ్వటం పట్ల శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యుడు జూలకంటి బ్రహ్మారెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ, అత్యంత త్వరగా అభివృద్ధి జరిగేందుకు కృషి చేస్తామని వివరించారు.



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ॥ ఆదివారం 30, మార్చి 2025 ॥

## ప్రతిపక్షం, అధికార పక్షం కాకుండా ఏకపక్షంగా
# ఆత్మకూరు అభివృద్ధికి కలిసిరండి

- కనీసం ఈ ఏడాది కాలంలోనైనా వార్డుల అభివృద్ధికి కృషిచేయండి
- కౌన్సిలర్‌గా మీ పేరు గుర్తుండేలా ఆత్మసంతృప్తితో పనిచేయండి
- బడ్జెట్ సమావేశంలో వార్డుసభ్యులకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దిశానిర్దేశం

**నెల్లూరు, మహానాడు:** ప్రతిపక్షం, అధికార పక్షం అని కాకుండా అంతా ఏకపక్షంగా ఆత్మకూరు పట్టణ అభివృద్ధిలో మున్సిపల్ వార్డుసభ్యులందరూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్పర్సన్ వెంకటరమణమ్మ అధ్యక్షతన శనివారం నిర్వహించిన ఆత్మకూరు మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశానికి మంత్రి ఆనం హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వార్డుసభ్యులుగా మీరు గెలుపొంది నాలుగేళ్లు గడిచి పోయాయని, కనీసం ఉన్న ఈ ఏడాది కాలంలోనైనా మీ వార్డుల అభివృద్ధికి, మీ పేరు నిలిచి ఉండేలా ఆత్మసంతృప్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజకీయ వైషమ్యాలు, కక్షలకు ఇది సమయం కాదని, ఆత్మకూరు అభివృద్ధికి కలిసికట్టుగా నడిచేందుకు మిమ్మల్ని స్వాగతిస్తున్నానని, అందరూ సమష్టిగా పట్టణ అభివృద్ధికి కృషిచేద్దామని వార్డుసభ్యులను మంత్రి ఆహ్వానించారు.

ఆత్మకూరులో ప్రతి మూడునెలలకొసారి అభివృద్ధి పనుల జాతర నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రధానం పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రణాళిక రూపొందించినట్టు చెప్పారు. పట్టణంలోని రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని సభ్యులు తెలిపారని, రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్టు చెప్పారు. మున్సిపాలిటీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రూ.53 కోట్ల నిధులు ఉన్నాయన్న మంత్రి, వీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సభ్యులకు సూచించారు. పాత ఆత్మకూరు మున్సిపాలిటీలో చాలా ఇళ్లు రిజిస్ట్రేషన్ కాలేదని, జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడి ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి స్థాయిని 200 పడకలకు పెంచేందుకు త్వరలోనే రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆత్మకూరుకు విచ్చేయనున్నారని చెప్పారు. ఆత్మకూరులో ఉన్న సంగం ఐటిఐని త్వరలోనే సంగంలోకి మారుస్తున్నట్టు చెప్పారు. దీని ప్రారంభానికి రాష్ట్ర మానవవనరులు, ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విచ్చేయనున్నట్లు చెప్పారు. త్వరలోనే బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను కళాశాలగా మారుస్తూ భవన నిర్మాణాలకు శంకుస్థాపన కూడా చేయనున్నట్లు చెప్పారు. జూన్, జూల్కె మాసాల్లో ఈ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు.

ప్రతి మూడునెలలకొకసారి ఆత్మకూరులో అభివృద్ధి కార్యక్రమాల జాతర నిర్వహించడం, పనులను త్వరగా పూర్తి చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల



నుంచి ప్రతి ఏడాది సుమారు రూ.100కోట్ల నిధులను సమీకరించి ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. మంత్రి నారాయణతో మాట్లాడి నుడా, మున్సిపల్ నిధులతో మున్సిపాలిటీని అన్నివిధాల అభివృద్ధి చేస్తామన్నారు. 2009-2014 మధ్యకాలంలో తనహయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ఆత్మకూరులో ఇప్పటివరకు ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. మళ్లీ ఆత్మకూరును అభివృద్ధి చేసుకునే అవకాశం కలిగిందని, ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని మంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

### రూ.30.36 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం

సుమారు రూ.30.36 కోట్ల అంచనాతో తయారుచేసిన ఆత్మకూరు మున్సిపల్ బడ్జెట్‌ను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. ప్రారంభ నిల్వ రూ.8.30 కోట్లు, పన్నుల వసూలు రూ.3.43 కోట్లు, ఇతర ఆదాయం : 7.33 కోట్లు, వినోదపు పన్ను రూ.50వేలు, సర్‌చార్జి స్టాంపు డ్యూటీ రూ.1.80 కోట్లు, గవర్నమెంటు గ్రాంట్స్ రూ.12.30కోట్లు మొత్తం రూ.33.17 కోట్లు అంచనాతో బడ్జెట్‌ను తయారుచేశారు. ఇందులో సుమారుగా ఖర్చులు 30.36 కోట్లు కాగా నిల్వ రూ.2.80 కోట్లుగా చూపించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, కమిషనర్ గంగా ప్రసాద్, ఆర్డీవో పావని, వైస్ చైర్మన్ సర్దార్, శ్రావణ్‌కుమార్, ఎక్స్ ఆఫిషియో సభ్యులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# 'గ్రీన్ ఎనర్జీ కారిడార్'కు కేంద్ర సహాయం అవసరం

- ఇంటర్ స్టేట్ ట్రాన్స్ మిషన్ ఛార్జీలను తగ్గించాలి
- పునరుత్పాదక ఇంధన యూనిట్లకు త్వరితగతిన అనుమతులివ్వాలి
- ఏపీకి ఐదు లక్షల పీఎం కుసుమ్ పంపు సెట్లు కేటాయించాలి
- విద్యుత్ శాఖ మంత్రుల సమావేశంలో కేంద్రాన్ని కోరిన మంత్రి గొట్టిపాటి

**అమరావతి, మహానాడు:** రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే గ్రీన్ ఎనర్జీ కారిడార్ కు కేంద్రం సహాయం చేయాలని కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ కు మంత్రి గొట్టిపాటి రవికుమార్ విజ్ఞప్తి చేశారు. ఇంధన శాఖ కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ అధ్యక్షతన వివిధ రాష్ట్రాలకు



చెందిన ఇంధన శాఖ మంత్రులు లక్నోలో శనివారం సమావేశం అయ్యారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో డిస్కంలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి, డిస్కంలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం తీసుకుంటున్న చర్యల్ని కేంద్ర సహాయ మంత్రికి వివరించారు.

గడిచిన ఐదేళ్లలో ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ రంగం సర్వనాశనం అయ్యిందని గొట్టిపాటి కేంద్రానికి వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ.50,000 కోట్ల అప్పుల భారం డిస్కంలపై పడినట్టు తెలిపారు. జగన్ ప్రభుత్వంలో డిస్కంలకు రావాల్సిన సబ్సిడీలను కూడా సకాలంలో చెల్లించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 11,352 కోట్లు డిస్కంలకు చెల్లించి వాటికి పునర్జీవం పోసినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అంతే కాకుండా ఈ ఏడాది ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కూడా రూ.13,000 కోట్లకు పైగా విద్యుత్ రంగానికి కేటాయించామని తెలిపారు. డిస్కంలను అప్పుల ఊబిలో నుంచి బయట పడేసేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు.

రాయలసీమ జిల్లాల్లో ఏర్పాటవుతున్న పునరుత్పాదక ఇంధన యూనిట్లలో ఉత్పత్తి అయిన విద్యుత్ ను ఉత్తరాంధ్ర వరకు వాడుకునేలా సరఫరా చేసేందుకు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే గ్రీన్



ఎనర్జీ కారిడార్ కు, బ్యాటరీ స్టోరేజ్ విద్యుత్ ప్రాజెక్ట్ లకూ ఆర్థిక సహాయం చేయాలని కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ ను ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి కోరారు. అదే విధంగా ఇంటర్ స్టేట్ ట్రాన్స్ మిషన్ ఛార్జీలను తగ్గించాలన్నారు. ఆ ఛార్జీల తగ్గింపుతో ట్రాన్స్ కో బలోపేతం అవుతుందని తద్వారా రాష్ట్ర ఇంధన రంగానికి పునర్వైభవం వస్తుందని గొట్టిపాటి తెలిపారు. అదే విధంగా ఇంధన సర్దుబాటు ఛార్జీల అమలు నిర్ణీత సమయంలో అమలయ్యే విధానాలతో పాటు పలు అంశాలకు సంబంధించి... ఏపీ ఈఆర్సీ చట్టాన్ని ప్రజలకు ఇబ్బందులు లేకుండా సంస్కరించే చర్యలు చేపట్టాలని కేంద్ర సహాయ మంత్రిని కోరారు.

దీనితో పాటు పునరుత్పాదక విద్యుత్ రంగానికి గేట్ వేగా నిలవాలనుకుంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సోలార్, సీబీజీ వంటి పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్లకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలన్నారు. అన్నదాతకు ఇబ్బందులు తొలగించేందుకు పీఎం కుసుమ్ పథకంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కు ఐదు లక్షల వ్యవసాయ పంపుసెట్లు కేటాయించాలని కేంద్ర సహాయం మంత్రి శ్రీపాద యశోనాయక్ కు మంత్రి గొట్టిపాటి రవికుమార్ విజ్ఞప్తి చేశారు.

వీటితో పాటు రాష్ట్ర విద్యుత్ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపైనా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ వినతులపై కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ సానుకూలంగా స్పందించినట్టు మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. వివిధ రాష్ట్రాల ఇంధన మంత్రులు తమ అభిప్రాయాలను ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఇంధన శాఖ మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

# మండపేటలో టీడీపీ సీనియర్ నేతలకు సన్మానం

**మండపేట, మహానాడు:**

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులను రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు



సన్మానించారు. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో కొనసాగుతూ ఎనలేని సేవలు అందించిన మాచవరానికి చెందిన కర్రి వెంకట రామకృష్ణా రెడ్డి, అర్తమూరుకు చెందిన చిర్ల వెంకట కృష్ణారెడ్డి (టైగర్), తాపేశ్వరం నకు చెందిన వల్లూరి వీరభద్రరావు, ద్వారపూడి కి చెందిన దాట్ల కృష్ణంరాజు, నేలటూరు కు చెందిన పుట్టా దొరబాబు, వెలగతోడు కు చెందిన వల్లూరి వీరవెంకట సత్యనారాయణ, మండపేటకు చెందిన అవసరాల వీర్రాజు, ద్వారపూడి కి చెందిన అడబాల వెంకట్రాజులను ఎమ్మెల్యే వేగుళ్ళ దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయబాబు, మండపేట మండల అధ్యక్షుడు యరగతపు బాబ్జి, అమలాపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి పుత్సల శ్రీనివాస్, నెక్కంటి రాంజి, నూని వీర్రాజు, బొల్లి తారకరామారావు, వాసంశెట్టి శ్రీను, తదితర్లు పాల్గొన్నారు

డిజిటల్ న్యూస్ పేపర్

ఆదివారం 30, మార్చి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



జనం గుండె చప్పుడు

# మహానాడు

08

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ॥ ఆదివారం 30, మార్చి 2025 ॥

## టీడీపీ కార్యకర్తకు రూ.5 లక్షల సాయం

● సాయాన్ని పంపిణీ చేసిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

**వెంకటగిరి, మహానాడు:** పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ లో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వెంకటగిరి శాసన సభ్యుడు కురుగొండ్ల రామకృష్ణ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త కొంపల అనసూయమ్మ ప్రమాదవశాత్తు మరణించగా కార్యకర్తల నిధి నుంచి వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు, అలాగే ఆల్తురుపాడు పంచాయతీకి చెందిన వేముల సుజాతకి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 2,67,000 రూపాయల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి పట్టణ అధ్యక్షులు, తిరుపతి పార్లమెంట్, రాష్ట్ర, పట్టణ, యువత, ఐటీడీపీ, మహిళ



అనుబంధ కమిటీ సభ్యులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హౌసింగ్ సమస్యలు పరిష్కరించాలి

◆పద్మారావు గౌడ్ ఆదేశం

**సికింద్రాబాద్:** సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో హౌసింగ్ స్కీం కు సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కరించాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. హౌసింగ్ స్కీంలపై శనివారం సితాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో అధికారులతో ఓ సమీక్షా సమావేశం జరిగింది.

లాలాపేటలోని చంద్ర బాబు నగర్‌లో గతంలో నిర్మించిన ఇళ్ళు శిధిల స్థితికి చేరిన పరిస్థితి పై పద్మారావు గౌడ్ అధికారుల వద్ద అసంతృప్తి వ్యక్తం చేశారు. అపాయకరంగా ఉన్న ప్రాంగణాల్లో ప్రజలు నివసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాయి నగర్‌లో నిర్మాణం పనుల్లో జాప్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

అదే విధంగా మరాఠా బస్తీ లో కొత్త ఇళ్ళను నిర్మించాలని, దోభీ ఘాట్, సుబాష్ చంద్ర బోస్ నగర్, ఆజాద్ చంద్ర శేఖర్ నగర్ లలో లబ్దిదారులకు ఇళ్ళు కేటాయించాలని సూచించారు. హమాలి బస్తీ లో వివాదాలు పరిష్కరించాలని, శాస్త్రి నగర్, లబ్ది బస్తీల్లో శిధిల స్థితి చేరిన భవనాల పునర్నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. సికింద్రాబాద్ హౌసింగ్ సెల్ ఏ.ఈ. క్రాంతి, అధికారులు మల్లికార్జున్, కార్పొరేటర్లు సామల హేమ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, కంది శైలజ, రాసురి సునీత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ప్రభంజనం

● ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మహానాడు:** ఆంధ్రరాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన కేవలం 9నెలలోనే అధికారంలోకి తెచ్చిన ఘనత అన్న నందమూరి తారక రామారావుకే దక్కుతుందని, పార్టీ ఆవిర్భావమే ప్రభజనం అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శనివారం నాడు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ



కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి, భారీ కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. అనంతరం మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాలయంలో జరిగే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు 50 బస్సులు, 100 కార్లు,100 బైకులు,100 ఆటోలు ఏర్పాటు చేసి వేలాది మందితో భారీ ర్యాలీగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి తరలివెళ్లారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ కార్యకర్తలే బలంగా, ప్రజల ఆశీర్వదమే అండగా 42 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ ముందుకు వెళ్తూ, నేడు 43వ వసంతంలోకి అడుగుపెట్టిందని, బడుగు, బలహీన వర్గాల కోసం ఎన్టీఆర్ పార్టీని స్థాపించి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, ప్రజల గుండెల్లో నిలిచిపోయిన వ్యక్తి ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే మాధవి కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో టీడీపీ బలోపేతానికి కృషి

● ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**క్రోసూరు, మహానాడు:** క్రోసూరులో జరిగిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ శాసన సభ్యుడు భాష్యం ప్రవీణ్ పాల్గొని, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి



ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీ రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ ఆవిర్భావం సందర్భంగా పలువురు సీనియర్ నాయకులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

అన్నీ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ నిబద్ధతతో పని చేస్తుందని తెలిపారు. పార్టీ కార్యకర్తను ఆర్థికంగా వృద్ధి చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికా బద్ధంగా పని చేస్తున్నారని, రానున్న రోజుల్లో అందరి సహకారంతో తెలుగుదేశం పార్టీని మరింతగా బలోపేతం చేసేలా కృషి చేస్తామన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు షేక్ భాషా, మండల ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## వ్యాపారాలకు హిందీ కావాలి.. రాజకీయాల వచ్చేసరికి హిందీ వద్దా..?

● సీఎం స్టాలిన్ వైఖరిని టీవీ 9 కాంక్లేవ్‌లో దుయ్యబట్టిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, మహానాడు:** దేశంలో త్రీ లాంగ్వేజ్ ఫార్ములా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోనే రూపుదిద్దుకుంది. దేశంలో హిందీ తప్పనిసరిగా నేర్చుకోవాలని ఒత్తిడి చేశామా? కొత్త విద్యా విధానం తీసుకొచ్చేందుకు తమిళనాడుకు చెందిన కస్తూరి రంగరాజన్ నేతృత్వం వహించారు. ఆయన సూచనల మేరకే 2022లో కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త విద్యా విధానం తీసుకొచ్చింది. ఇన్నేళ్ల తర్వాత స్టాలిన్‌కు కొత్త ఎడ్యుకేషన్ పాలసీ గుర్తుకొచ్చింది. ఎన్నికలు వస్తున్నాయనగానే ఎక్కడ లేని సమస్యలు ఆయనకు గుర్తొస్తాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన టీవీ 9 కాంక్లేవ్‌లో మాట్లాడారు.

నాలుగేళ్లలో తమిళనాడులో ఏం జరిగిందో అందరికీ తెలుసు. అవినీతి, లిక్కర్ స్కామ్ నుంచి తమిళనాడు ప్రజలను పక్కదారి పట్టించేందుకు సీఎం స్టాలిన్ కొత్త నాటకాలకు తెరలేపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏ రాష్ట్రానికి వెళ్లినా అక్కడి భాషతోనే ఆయన ప్రసంగం ప్రారంభిస్తారు. ప్రాంతీయ భాషలకు ఆయన అంతలా గౌరవం ఇస్తారని తెలిపారు. కిషన్ రెడ్డి ఇంకా ఏమన్నారంటే..

ఉన్నత పాఠశాల విద్య వరకు మాతృభాషలోనే చదువుకోవాలని కొత్త విద్యా విధానం చెబుతోంది. తమిళనాడు నుంచి ఆలిండియా సర్వీసులకు ఎవరైనా ఎంపికై ఉత్తరప్రదేశ్ లో పనిచేయాల్సి వస్తే ఎలా పని చేస్తారు. హిందీ నేర్చుకుంటే ఉత్తరాదిలో పనిచేయడం సులభం కదా. తమిళనాడు డీఎంకే నేతల పిల్లలందరూ ఢిల్లీలో, ఉత్తరాదిన చదువుకుంటున్నారు. డీఎంకే నేతలు నిర్వహించే విద్యాసంస్థల్లో హిందీ బోధన ఉంది. తమిళనాడులో సీబీఎస్ఈ సహా ప్రైవేట్ విద్యాసంస్థల్లో హిందీ బోధన జరుగుతుంది.

వ్యాపారాలు చేసుకునేందుకు హిందీ అవసరం కానీ.. రాజకీయాల వచ్చే సరికి హిందీ వద్దా..? తమిళనాడు ప్రజల్లోనూ హిందీ విషయంలో ఎలాంటి అభ్యంతరం లేదు. ?రాజకీయాల కోసమే డీఎంకే నేతలు, కాంగ్రెస్ నాయకులు ఈ నాటకాలు చేస్తున్నారు. ఇప్పటికిప్పుడు తెలంగాణ, కర్ణాటకలో ఎన్నికలు జరిగితే బీజేపీ అధికారంలోకి వస్తుంది. ఇటీవల తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ రెండు సీట్లు గెలుచుకుంది. తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ నుంచే 60% ఆదాయం వస్తోంది. అలాంటప్పుడు హైదరాబాద్‌ను వదిలి ఆదిలాబాద్‌లో




ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నిస్తే ఎలా ఉంటుంది? దేశంలో కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. దేశాభివృద్ధి కోసం వివిధ ప్రాంతాల్లో ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. కొన్ని పార్టీలు రాష్ట్రాల్లో గ్యారంటీల పేరుతో ఏవేవో హామీలు ఇస్తున్నారు. వాటిని అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదా? మీరు గ్యారంటీలు ఇచ్చి, అందుకు నిధులు మేం ఇవ్వాలంటే ఎలా?

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వంద శాతం. తప్పకుండా అమలు చేస్తున్నాం. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మోదీ ప్రధాని అయ్యే వరకు ఎన్ని జాతీయ రహదారులు ఉన్నాయో, ఈ పదేళ్లలో అన్ని రహదారులు కొత్తగా ఏర్పడ్డాయి. బీజేపీలో ప్రజాస్వామ్యం ఉంటుంది. కేసీఆర్ తర్వాత పార్టీ అధ్యక్షుడు ఎవరో చెప్పొచ్చు. బీజేపీలో అలా కాదు. జేపీ నడ్డా తర్వాత అధ్యక్షుడు ఎవరో ఆ దేవుడు కూడా చెప్పలేడు. బీజేపీ అధికారంలోకి రాకపోతే, మోదీ ప్రధాని కాకపోతే ఆర్టికల్ 370 రద్దు సాధ్యపడేది కాదు. రామజన్మభూమి ఆలయ నిర్మాణం జరిగి ఉండేది కాదు. పాకిస్తాన్ ఐఎస్ఐ కుట్రలు, సీమాంతర ఉగ్రవాద దాడులు కొనసాగుతూ ఉండేవి.

బీజేపీకి అన్ని పార్టీలు భయపడుతున్నాయి. బీజేపీని ఎదుర్కోలేక కొన్ని పార్టీలు ఏకమవుతున్నాయి. వారసత్వ పార్టీలన్నీ ప్రైవేటు కంపెనీలుగా మారి డబ్బులు దండుకోవడమే పనిగా పనిచేస్తున్నాయి. గతంలో డబ్బులు తెచ్చి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి ఇచ్చిన వారికే గనుల కేటాయింపులు జరిగేవి. ఇప్పుడు పూర్తి పారదర్శకంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేలం ప్రక్రియ ద్వారా గనుల కేటాయింపు జరుగుతోంది.

## పేదల కోసం పుట్టిన పార్టీ టీడీపీ!

● ఏపీఐడీసీ చైర్మన్ దేగల ప్రభాకర్

**గుంటూరు, మహానాడు:** తెలుగుదేశంపార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో ర్యాలీ గా టీడీపీ కేంద్ర కార్యాలయానికి వెళ్లారు. గుంటూరు నాజ్ సెంటర్ లోని అన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. 20 కార్లు, 100 బైక్ లతో చైర్మన్ దేగల ప్రభాకర్ గుంటూరు నుంచి టీడీపీ కేంద్ర కార్యాలయానికి పార్టీ నాయకులూ ,కార్యకర్తలు, అభిమానులతో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా చైర్మన్ దేగల ప్రభాకర్ మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు అన్న నందమూరి తారక రామారావు 1982 మార్చి 29 న తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ఒక ప్రభంజనం సృష్టించిన పార్టీ ఏదైనా ఉందంటే తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు.

కుల మతాలకతీతంగా పార్టీని స్థాపించి ఏర్పాటుచేసిన తొమ్మిది నెలల కాలంలోనే కాంగ్రెస్ పార్టీని మట్టి కల్పించిన ప్రాంతీయ పార్టీ టిడిపి అని పేర్కొన్నారు. అటు రాజకీయ రంగంలోనే కాకుండా సినీ రంగంలో రాముడిగా, కృష్ణుడిగా వెంకటేశ్వరుడిగా, రాజకుమారుడిగా వివిధ పాత్రల్లో అగ్ర కథానాయకుడిగా ప్రజల్లో తగిన గుర్తింపు తెచ్చుకున్న యుగ పురుషుడు అన్న నందమూరి తారక రామారావు అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే పేదలు కడుపునిండా మూడు పూటలా అన్నం తినాలనే ఉద్దేశ్యంతో కి.లో రూ.2 లకే బియ్యం పథకాన్ని తీసుకొచ్చారు. అదేవిధంగా సొంత ఇల్లు పేదలకు ఉండాలని ఆలోచనతో ఎన్టీఆర్ పక్కా గృహాన్ని తీసుకొచ్చిన మహోన్నతమైన వ్యక్తి రామారావు అన్నారు. అంతేకాకుండా అన్న నందమూరి తారక రామారావు అమలు చేసిన సంక్షేమ పథకాల దేశానికి మార్గదర్శక నిలుస్తున్నాయని గుర్తు చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల్లో 33% రిజర్వేషన్ తో పాటు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు తీసుకొచ్చిన ఘనత అన్న



నందమూరి తారక రామారావుకు దక్కుతుందని గుర్తు చేశారు. రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో జిల్లా కార్యదర్శి యర్రగోపు నాగేశ్వరరావు, నగర పార్టీ ప్రధాన కార్యదర్శి సొపాటి రత్నం, లింగంగుంట్ల ఆదాం, బీరం వెంకటేశ్వరరావు, బీరం శ్రీనివాసరావు, బొక్కిసం శివరామ్, రాగం సదాశివరావు, నర్రా సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు, కబ్జాదారులు కుమ్మక్కై మా భూమికి హద్దులు చూపడం లేదు

● అర్జీదారుల నుండి వినతులు స్వీకరించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు

● బాధితుల సమస్యలు విని పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన పల్లా శ్రీనివాసరావు

**మంగళగిరి, మహానాడు:**

ఇక్కడి టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు పలువురు పార్టీ పదవులను ఆశించి అర్జీలు ఇవ్వగా మరికొందరు వివిధ సమ స్యలపై అర్జీలు ఇచ్చి సమస్యలను పరిష్కరించాలని అభ్యర్థించారు.

- అనంతపురం జిల్లా, వజ్రకరూరు వెంకటాయపల్లికి చెందిన బొమ్మినేని భాస్కర్ విజ్ఞప్తి చేస్తూ.. తన కిడ్నీలు పాడైయ్యాయని ఆరోగ్య పరిస్థితి బాగోలేదని.. తాను చిన్నప్పటి నుండి టీడీపీ పార్టీ కోసం కష్టపడి పనిచేశానని.. దయ చేసి తనకు సాయం చేసి ఆదుకోవాలని రాష్ట్ర అధ్యక్షులకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశాడు.
- నంద్యాల జిల్లా, ప్యాపిలి మండలం మునిమడుగు గ్రామంలో అభివృద్ధి పనుల్లో భాగంగా గతంలో తాము చేసిన బిల్లులు నేటికి రాక ఇబ్బంది పడుతున్నానని.. దయ చేసి తనకు రావాల్సిన బిల్లులు ఇప్పించాలని చిట్టెపు ఈశ్వర్ రెడ్డి అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు.



- మా తాత తనకు రాసి ఇచ్చిన భూమిని అధికారులు కబ్జా దారులు కుమ్మక్కై ఆ భూమికి హద్దులు చూపకుండా ఇబ్బంది పెడుతున్నారని.. ఎన్నిసార్లు సర్వే కోసం చలానా కట్టినా పట్టించుకోవడంలేదని.. దయచేసి తన భూమినికి హద్దులు చూపేలా ఆదేశించాలని నెల్లూరుకు చెందిన సాంబాయపాళెం పద్మావతి పల్లా శ్రీనివాసరావుకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- వీటితోపాటు పలువురు ఉద్యోగాల కోసం అభ్యర్థించగా.. మరికొందరు పింఛన్‌లు, సీఎం ఆర్ఎఫ్ కోసం అర్జీలు ఇచ్చారు. మరికొందరు ఇబ్బందుల్లో ఉన్న తమ కుటుంబాలకు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని వేడుకున్నారు.





## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి పాలన


● మంత్రి సంధ్యారాణి

**సాలూరు, మహానాడు:**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులకు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గత ఐదేళ్ల అరాచక పాలన నుండి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగించడంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తల అద్భుతమైన కృషిని అభినందించారు.

ప్రజా సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను ముందుకు తీసుకెళు _ందని మంత్రి పేర్కొన్నారు.

తెలుగు ప్రజల అభివృద్ధి, ఆత్మగౌరవం



కోసం 43 ఏళ్లుగా నిస్వార్థంగా సేవలందిస్తున్న తెలుగుదేశం పార్టీ, ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకుని పనిచేస్తోందని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా, పార్టీ కార్యాలయం నుండి తెలుగుదేశం పార్టీ విగ్రహం వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో మంత్రి పాల్గొని, విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు.

కార్యక్రమంలో భాగంగా, పార్టీ కోసం నిస్వార్థంగా సేవలందిస్తున్న 43 మంది తెలుగుదేశం పార్టీ కార్య కర్తలను మంత్రి సన్మానించారు. వారి అంకితభావాన్ని గుర్తించి, భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో నిమగ్నమయ్యేలా ప్రోత్సహించారు.

అదేవిధంగా సాలూరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, అక్కడి రోగులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు, పేద మహిళలకు చీరలను అందజేశారు. ప్రజలకు సేవ చేయడమే నిజమైన రాజకీయ సేవ అని పేర్కొంటూ, ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని తమ సంఘీభావాన్ని వ్యక్త రిచారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణ పై చర్చించి, తెలుగుదేశం పార్టీ ముందున్న లక్ష్యాలను సాధించడానికి కట్టుబడి ఉండాలని ప్రతి కార్యకర్తను ఉద్బోధించారు.

డిజిటల్ న్యూస్ పేపర్

ఆదివారం 30, మార్చి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



జనం గుండె చప్పుడు
# మహానాడు
09
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 30, మార్చి 2025 ||









# ప్రజాసేవే ఎన్టీఆర్ ట్రస్ట్ లక్ష్యం!

- పేదల పక్షపాతి ఎన్టీఆర్
- బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ పాటుపడ్డారు
- ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజమే సీఎం చంద్రబాబు లక్ష్యం
- మహిళలు తమలోని శక్తిని గ్రహిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారు
- 4వ రోజు కుప్పం పర్యటనలో నారా భువనేశ్వరి వెల్లడి

**కుప్పం, మహానాడు:** ఎన్టీఆర్ పేదల పక్షపాతి అని ఆయన స్ఫూర్తితో పేదరికం లేని సమాజం కోసం సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని నారా భువనేశ్వరి అన్నారు. సామాజిక న్యాయం కోసం ఎన్టీఆర్ ఎనలేని కృషి చేశారని, ఆయన అడుగుజాడల్లో సీఎం చంద్రబాబు పయనిస్తున్నారని అన్నారు. నాలుగో రోజు కుప్పం పర్యటనలో భాగంగా పలు కార్యక్రమాల్లో భువనేశ్వరి పాల్గొన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మహిళలతో సమావేశమయ్యారు.

## సామాజిక న్యాయం టీడీపీతోనే సాధ్యం

టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం కుప్పంలో కార్యకర్తల సమక్షంలో జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉంది. బడుగు,బలహీన వర్గాల ప్రజల అభ్యున్నత కోసమే ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారు. కేవలం 9 నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతితో పాటు మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. ఆయన ఆశయాలకు అనుగుణంగానే



సీఎం చంద్రబాబు పార్టీని ముందుకు తీసుకువెళ్తున్నారు. పేదలందరికీ సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటున్నారు.

## కార్యకర్తలే టీడీపీ బలం

ఎన్ని ఒడుదుడకులు వచ్చినా పార్టీని అంటిపెట్టుకుని, చంద్రబాబుకి తోడుగా నిలిచింది కార్యకర్తలే. కష్టాల్లో ఉన్నప్పుడు మాకు మనోధైర్యాన్ని ఇచ్చిందీ కార్యకర్తలే. గత ఐదేళ్లలో ఎందరో కార్యకర్తలు పార్టీ కోసం తమ జీవితాలను త్యాగం చేశారు. కొందరు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడారు. జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు విడిచారు. కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటాం. వారికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అండగా నిలబడతాం.

## ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే పేదల ముఖాల్లో చిరునవ్వు

ఎన్టీఆర్ ట్రస్ట్ స్థాపించి 28 సంవత్సరాలయ్యింది. ఎన్టీఆర్ స్ఫూర్తితో, చంద్రబాబు ఆలోచనలు, సహకారంతో ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ట్రస్ట్ ద్వారా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి ఇప్పటి వరకూ 7,531 మందికి శిక్షణ అందించాము. 2,500 మందికి ఉద్యోగాలు కూడా వచ్చాయి.

## ట్రస్ట్ ద్వారా సేవల విస్తరణ

ట్రస్ట్ ద్వారా సంజీవని ఆరోగ్య క్లీనిక్‌లు నడుపుతున్నాము. ఈ క్లీనిక్స్ వల్ల ఒక లక్షా 60 వేల 290 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించాము. ఇందుకోసం రూ. 4 కోట్ల 2 లక్షల 50 వేలు ఖర్చు చేశాం. ట్రస్ట్ ద్వారా 14 వేల 56 హెల్త్ క్యాంప్స్ కూడా నిర్వహించాం. వీటి ద్వారా 20 లక్షల మందికి ప్రయోజనం కలిగింది. ఇందుకోసం రూ. 22.43 కోట్లు ఖర్చుయింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో గండిపేటలో స్కూల్, మహిళఆ డిగ్రీ కాలేజ్ నిర్వహిస్తున్నాం. అందులో వచ్చిన లాభాలతో చల్లపల్లిలో స్కూలు నిర్వహిస్తున్నాం. విపత్తుల సమయంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు సేవలు అందించాం. ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి తీరుకొచ్చాం. కేరళలో వరదలు, హుద్ హుద్, తిత్లీ తుఫాన్, కర్నూలు వరదలు, విజయవాడ వరదల సమయంలో బాధితులకు ఎన్టీఆర్ ట్రస్ట్ అండగా నిలిచింది.

## ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మహిళలకు శిక్షణ

కుప్పంలో 150 మంది మహిళలకు టైలరింగ్, జ్యూట్ బ్యాగ్ తయారీ, సిల్క్ దారంతో గాజుల తయారీ, చికెన్ కారీ ఎంబ్రాయిడరీ లో శిక్షణ ఇచ్చాము. త్వరలో బ్యూటీషిన్ కోర్సులు, మగ్గం వర్క్ లో ట్రైనింగ్ ఇస్తాము. మహిళలు ఉపాధి పొందడమే కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదిగి పలువురికి ఉపాధి కల్పించాలని నారా భువనేశ్వరి అన్నారు. అంతకుముందు కుప్పంలో సీఎం చంద్రబాబు తెచ్చిన షాహీ గార్మెంట్స్ ను నారా భువనేశ్వరి సందర్శించారు.
















డిజిటల్ న్యూస్ పేపర్

ఆదివారం 30, మార్చి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



10
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ॥ ఆదివారం 30, మార్చి 2025 ॥

## అమరావతిలో సీఎం ఇంటికి శంకుస్థాపన 9న

**అమరావతి:** రాజధాని అమరావ తిలో సీఎం చంద్రబాబు కొత్తగా కొనుగోలు చేసిన స్థలంలో ఇంటి నిర్మాణానికి సంబంధించి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. వచ్చే నెల (ఏప్రిల్) 9న భూమి పూజ చేయనున్నట్లు తెలిసింది. గత ఏడాది ఆఖరులో వెలగపూడి రెవెన్యూ పరిధిలోని ఈ6 రోడ్డుకు ఆనుకుని 5 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేశారు. ఇందులో ఇంటి నిర్మాణాన్ని చేపట్టనున్నారు.

అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్సు 2 కి.మీ దూరంలోనే ఈ స్థలం ఉంది. అమరావతి పునర్నిర్మాణ పనులు త్వరలో ప్రధాని చేతుల మీదుగా ప్రారంభం కానున్నాయి. ఇంటి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని నిర్ణయించారు.

ఉద్యానం, రక్షణ సిబ్బందికి గదులు, వాహనాల పార్కింగ్, తదితర అవసరాలను కూడా నిర్మాణంలో పరిగణనలోకి తీసుకుంటారు.

వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్న తలంపుతో ముఖ్య మంత్రి ఉన్నారు. సన్నాహక చర్యల్లో భాగంగా శుక్రవారం మంత్రి లోకేశ్ కార్యాలయ సిబ్బంది, వాస్తు సిద్ధాంతి వచ్చి స్థలాన్ని పరిశీలించారు. చదును చేసే పనులను కూడా ప్రారంభించారు. ఈ స్థలాన్ని నెలాఖరు లోగా రిజిస్ట్రేషన్ చేయించనున్నట్లు తెలిసింది. ఈ ప్లాట్ గుండా వెళ్తున్న విద్యుత్తు స్తంభాలను మార్చనున్నారు.



## సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్

- ఎమ్మెల్యే సోమిరెడ్డి

**అక్కంపేట, మహానాడు:** మనుబోలు మండలం అక్కంపేటలో అంగరంగ వైభవంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సంక్షేమ పథకాలకు ఆద్యుడైన నందమూరి తారక రామారావు టీడీపీని స్థాపించి 43 ఏళ్లు కావడం ఆనందంగా ఉంది. సామాజిక పింఛన్, పక్కా ఇళ్లు, రూ. 50కే హార్స్ పవర్ విద్యుత్, మహిళలకు ఆస్తిహక్కు, మండల వ్యవస్థ ఏర్పాటు తదితర ఎన్నో సంస్కరణలకు రూపకర్త ఎన్టీఆరే. టీడీపీ ఆవిర్భావం నుంచి ఒకే పార్టీలో కొనసాగడంతో పాటు మూడు తరాల నేతలైన నందమూరి తారక రామారావు, నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబుతో కలిసి పనిచేసే అవకాశం నాకు దక్కడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని సోమిరెడ్డి ఆనందరం వ్యక్తం చేశారు.


**తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యుడు బూర్ల రామాంజనేయులు ప్రత్తిపాడు మండలంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేశారు, అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు. కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.**



### కార్యకర్తల అంకితభావమే
## టీడీపీకి శ్రీరామరక్ష!

- ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

**గుంటూరు, మహానాడు:** పట్టణంలోని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ కార్యాలయంలో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎమ్మెల్యే ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.తెలుగుదేశం పార్టీ బలమంతా కార్యకర్తలే. తెలుగుదేశం జెండాను,ఎజెండాను నిలబెట్టేది, ముందుకు తీసుకువెళ్ళేదీ కార్యకర్తలే. వారి



అంకితభావమే పార్టీకి శ్రీరామరక్ష. టీడీపీ కార్యకర్తలందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టింది తెలుగుదేశం. అణగారిన వర్గాలకు అండగా నిలిచింది పసుపు జెండా. సమాజమే దేవాలయం ప్రజలేదేవుళ్ళు అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన తెలుగు రాష్ట్రాల అభివృద్ధి ప్రజా సంక్షేమానికి శ్రమిస్తున్న తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ దళిత మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంస్థాగతంగా బీజేపీని బలోపేతం చేయాలి

- బీజేపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు చెరుకూరు తిరుపతిరావు

**మంగళగిరి, మహానాడు:** పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మునగాల నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా గుంటూరు బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థాగతంగా భారతీయ జనతా పార్టీని



బలోపేతం చేయాలని, ప్రతి బూత్ లో బీజేపీ బూత్ కమిటీని ఉండాలని, మండల కమిటీ సమర్థవంతంగా పనిచేస్తే, రాబోయే పురపాలక ఎన్నికల్లో కౌన్సిలర్లుగా గెలిచి బిజెపి జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు.

పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి బలంగా ఉందని, ప్రభుత్వ పథకాలన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలందరికీ ఆ పథకాలన్నీ అందే విధంగా మంగళగిరి పట్టణ కమిటీ, అన్నీ బూత్ కమిటీ అధ్యక్షులు పనిచేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీని మంగళగిరి పట్టణంలో మరింత బలంగా తయారు చేయాలని సూచన చేశారు. సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు వై.వి.సుబ్బారావు, చరకా కుమార్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు కొత్తూరు సుబ్బారావు, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా నవనీత్ కృష్ణారెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు తుల్లిమిల్లి రామకృష్ణ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు తుల్లిమిల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు కోవెల కారు రాకేష్ జీ, పట్టణ ప్రధాన కార్యదర్శి కమల కృష్ణ, మొండి వీరబాబు మాజీ పట్టణ అధ్యక్షులు కాండ్రు భాను కిషోర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేతలకు, కార్యకర్తలకు సీఎం టీడీపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**అమరావతి, మహానాడు:**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 'తెలుగుదేశం కుటుంబ సభ్యులకు' శుభాకాంక్షలు. 43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ.. మన తెలుగుదేశం పార్టీ. 'అన్న' నందమూరి తారకరామారావు దివ్య ఆశీస్సులతో... సంచలనంగా ఆవిర్భవించిన తెలుగుదేశం దేదీప్యమానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణం. పీకపై కత్తిపెట్టినా 'జై తెలుగుదేశం' నినాదం తప్ప వేరే మాట వినిపించని గొంతుక ఉండే కార్యకర్తలు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం. తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన జెండా. తెలుగు వారిని అభివృద్ధి పథాన నడిపించిన జెండా.

తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిన జెండా.. తెలుగు వారికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఇచ్చిన జెండా... ఆడపడుచులకు అండగా నిలిచిన జెండా... రైతన్నల కన్నీరు తుడిచి, వెన్నంటే ఉన్న జెండా... సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాజకీయానికి అర్థం మార్చిన జెండా.

బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం తెచ్చిన జెండా. భావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా... మన పసుపు జెండా!

దేశంలో మరే రాజకీయ పార్టీ కూడా తెలుగుదేశం స్థాయిలో ప్రజల జీవితాలను ప్రభావితం చేయలేదు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు.. ఆ తరువాత అని ప్రతి ఒక్కరు గుర్తించే పరిస్థితి ఉంది. ప్రజల జీవితాల్లో ఆ స్థాయి మార్పులు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగు దేశం. కోటికి పైగా సభ్యత్వాలతో అసాధారణ రికార్డును సృష్టించి... తెలుగువాడి పౌరుషంలా రెపరెపలాడుతున్న మన తెలుగు దేశం జెండాకు, ఆ జెండా మోస్తున్న కార్యకర్తలకు, నాయకులకు సెల్యూట్ చేస్తూ...చారిత్రాత్మక దినమైన నేటి రోజున...ప్రజా సేవకు పునరంకితం అవుతామని సంకల్పం చేస్తున్నాను. జై తెలుగుదేశం... జోహార్ ఎన్టీఆర్! అని పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.



## మంచితనాన్ని చేతగానితనంగా తీసుకోవద్దు

- అల్లరి మూకల ఆట కట్టిస్తాం
- తెలుగుదేశం పార్టీ ఫ్లెక్సీ, జెండాలు చించడంపై మంత్రి సుభాష్ అసహనం

**రామచంద్రపురం:** రామచంద్రపురం నియోజవర్గంలో పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తున్నామని.. ఐనా కొంతమంది ఆకతాయిలు పార్టీ ఫ్లెక్సీలు చించటం, పార్టీ పతాకాలు పీకడం వంటి కవ్వింపు చర్యలుకు పాల్పడుతున్నారని, వారిపై చర్యలు తప్పవని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఘాటుగా హెచ్చరించారు.

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ సంబరాలు జరుపు కుంటున్న ఈ తరుణంలో రామచంద్రపురం ఏడో వార్డులోని శీలంవారి సావరంలో కొంతమంది ఆకతాయిలు తెలుగుదేశం పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు చింపి పారవేయడంపై మంత్రి సుభాస్ తీవ్రంగా స్పందించారు. ఈ సంఘటన వెనక ఎవరున్నా వారిపై చట్టపరంగా, న్యాయపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఎవరి పార్టీపై వారికి అభిమానం ఉండవచ్చు.. కానీ మా పార్టీని చులకన చేసే పనులు చేస్తే ఉపేక్షించేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. తమ పార్టీ అధినాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు కక్ష సాధింపు చర్యలు లేకుండా, సమన్వయంతో, అందరూ సమానమే అనే భావంతో ముందుకు సాగిపోతున్నామన్నారు. పార్టీ నాయకుల, కార్యకర్తల,



అభిమానుల మనోభావాలు దెబ్బతీసేలా ఎవరైనా ప్రవర్తిస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

పార్టీ జెండాలు, ఫ్లెక్సీ చింపిన విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసామని, చట్టం తన పని తాను చేస్తుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో కూడా తమ పార్టీ కార్యకర్తలపై ఇదే ప్రాంతంలో దాడి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తమ పార్టీ సిద్ధాంతాలు, చట్టానికి లోబడి తాము నడుచుకుంటున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు.

ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. మంత్రి సుభాష్ వెంట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం , తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఉగాది ఆచారాలు - సత్ఫలితాలు

- సంవత్సరాది రోజు– కుటుంబసభ్యులు అందరూ – సూర్యోదయపు పూర్వము నువ్వుల నూనె ఒంటికి రాసుకొని, శీకాయ పొడి లేదా కుంకుళ్ళుతో అభ్యంగన స్నాన మాచరించాలి.
- ఈ అభ్యంగన స్నాన విధి వలన జ్యేష్టాదేవి నిష్క్రమించి, లక్ష్మీశక్తులకి ఆహ్వానం కలుగుతుంది.
- సంవత్సరాది రోజు ప్రాతఃకాల ప్రథమ పూజ అనంతరం,'ఉగాది పచ్చడి' నివేదించి ప్రసాదంగా స్వీకరించాలి.
- ఉగాది పచ్చడి నివేదన అయ్యేంతవరకూ... కాఫీ, టీ, పాలు, అల్పాహారము స్వీకరించ కూడదు.
- తిథి దేవత, నక్షత్ర దేవత, వార దేవత, మాస దేవత, సంవత్సర దేవత, నవగ్రహ దేవతల మరియు ఇంద్రాది దిక్పాలక దైవిక శక్తుల అనుగ్రహాన్ని స్వీకరించుటకు ఏకైక మార్గం – "పంచాంగం పూజ" మరియు "పంచాంగ శ్రవణము" లలో ప్రత్యక్ష్యంగా పాల్గొనుట.
- నూతనసంవత్సరపు వేళలో – సద్బ్రాహ్మణుని నూతన వస్త్రాలతో సత్కరించుట మహాపుణ్య ప్రదము.
- చైత్ర శుద్ధ పాడ్యమి నాడు–"హనుమత్ కాషాయ ధ్వజాన్ని" అర్చించి, ఇంటి ఆవరణలో ఎగురవేసినట్లైతే ఆ గృహానికి – సంపూర్ణ రక్షణ కలుగుతుంది.
- 'కుష్మాండము' ను ( బూడిద గుమ్మడికాయ) పూజచేసి, ఇంటిముంగిట కుష్మాండ ధారణ చేయడం వలన గృహ మరియు వాస్తుదోషాల ఉపశమనము.
- "శ్రీవిశ్వావసు" నామ సంవత్సర ఉగాదినాడు భగవంతునికి నివేదించిన ప్రసాదాన్ని మరియు వస్త్రాలను పేదవారికి వితరణ విధేయతతో అనుసరించాలి.



## విశ్వవసు వత్సర మహోత్సవం!

పచ్చటి ఆకుల పరిమళం..
పచ్చడి రుచుల సమ్మేళనం..
కొత్త ఏడాది కాంతులు చిందించే
మంగళకరమైన ఉగాది వచ్చింది!

గడిచినదాన్ని గమనం చేసుకునీ
కొత్త ఆశలతో ముందుకు సాగాలి!
దుఃఖాన్నధిగమించి సంతోషం చేరాలి!
జీవితాన్ని అహరహం జయించాలి!

మామిడి పూతల్లో మంగళ మకరందం..
మంచిరోజే నేడు మనకనుసంధానం!
విశ్వవసు లోకానికి వెలుగుల పండుగ..
సుభిక్ష జీవనవికాసానికిది తొలి అడుగు!


రాగి కిరణాలు రమ్యంగా తాకగా..
కనుల ఆనందం పూస్తోంది భువిపై!
ఆశయాలను అంకురించుకునే వేళ
మనసావాచా ఉగాదిని స్వాగతిద్దాం!

కొత్త ఆశలతో కొత్త వెలుగుతో...
కొత్త వత్సరానికి స్వాగతమిచ్చేరోజు!
పచ్చటి మామిడి తోరణాలతో..
పండుగ శోభను పెంచిపంచే రోజు!

పచ్చడి రుచుల ప్రయోగమే జీవితం..
తీపి– చేదు– పులుపు– వగరు....!
అన్ని అనుభవాల సమ్మేళనం!
సాఫీగాసాగిపోనిదే నిజమైన జీవనం!

గడిచిన బాధల్ని గాలికి వదిలాలి..
తరువాతి అడుగును ధైర్యంగా వేయాలి!
నూతన సంవత్సర వనరులతో..
మన లక్ష్యాలతీరాలను చేరాలి!

కొత్త వసంతం నిండా విరబూసింది!
ప్రకృతిలో నూతన శోభ
వెల్లివిరుస్తోంది!
ప్రతి ఇంటా ఉల్లాస హాస్యం!
ప్రతి మనసులో నవ ఉగాది
కాంతి!



-రామకృష్ణ

డిజిటల్ న్యూస్ పేపర్

ఆదివారం 30, మార్చి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com




జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 30, మార్చి 2025



## మహేష్‌తో బోయపాటా?

టాలీవుడ్ మాస్ యాక్షన్ డైరెక్టర్స్ లో బోయపాటి శ్రీను ఒకరు. మిగతా సినిమాలు ఎలా ఉన్నా సరే ఆయన తీసే సినిమాలకు ఒక లెక్క ఉంటుంది. బోయపాటి సినిమా అంటే ఊర మాస్ బొమ్మ అనేలా ఆడియన్స్ మైండ్ లో ఫిక్స్ అయ్యేలా చేసుకున్నాడు. అఖండ తో సూపర్ హిట్ అందుకున్న బోయపాటి శ్రీను నెక్స్ట్ అఖండ 2 తో వస్తున్నాడు. ఈ సినిమా విషయంలో అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. అఖండ 2 సినిమాను పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ ప్లాన్ చేస్తున్నారని తెలిసిందే. ఇక ఇదిలాఉంటే బోయపాటి శ్రీను సూపర్ స్టార్ మహేష్ తో ఒక సినిమా చేయాలని అనుకున్నారు. ఊర మాస్ డైరెక్టర్ తో మహేష్ బాబా ఇది సాధ్యమయ్యే పనేనా అనుకోవచ్చు. బోయపాటి సినిమా అంటే ఫ్యాక్షన్ కథలు లేదా ఊర మాస్ సినిమాలు. ఐతే కెరీర్ లో పెద్దగా అలాంటి ఫ్యాక్షన్ కథలు చేయని మహేష్ కి కచ్చితంగా కొత్తగానే ఉంటుంది. అంతేకాదు మహేష్ బోయపాటి సినిమా కోసం ఫ్యాన్స్ అంతా ఎంతో ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఐతే మహేష్ ని వైట్ అండ్ వైట్ డ్రస్ లో ఒక పక్కా ఊర మాస్ సినిమా చేయాలని కొన్నాళ్లుగా బోయపాటి ట్రై చేస్తున్నాడు. అప్పుడు ఇప్పుడు అనుకోవడమే తప్ప అది సాధ్య పడలేదు. ఐతే బోయపాటి శ్రీను తో మహేష్ సినిమా ఇక మీదట సాధ్యం కాదనే చెప్పొచ్చు. ఎందుకంటే రాజమౌళి సినిమాతో మహేష్ ఇంటర్నేషనల్ స్టార్ గా క్రేజ్ తెచ్చుకోబోతున్నాడు. సో జక్కన్నతో తీశాక మళ్లీ అదే రక్తపాతం సినిమాలు చేస్తాడని చెప్పలేం. రెండు కీలక అప్‌డేట్స్ మహేష్ ని ఎగ్జైట్ చేసే కథ రాసుకుంటే అది కూడా పాన్ ఇండియా అప్పీల్ ఉంటుందని అనిపిస్తే మాత్రం బోయపాటి కి మహేష్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చే ఛాన్స్ ఉంటుంది. ఐతే జక్కన్న సినిమా కోసం మహేష్ దాదాపు 3 ఏళ్లు టైం ఇచ్చాడు. నెక్స్ట్ సినిమా ఎవరితో అన్నది క్లారిటీ లేదు. బోయపాటి శ్రీను మాత్రం తెలుగు ఆడియన్స్ మిస్ అవుతున్న కల్ట్ మాస్ సినిమాలే చేస్తూ తన ఫ్యాన్స్ ని అలరింపచేస్తున్నాడు. ఫ్యూచర్ లో మహేష్ తో బోయపాటి సినిమా చేస్తాడా అన్నది తెలియదు కానీ డైరెక్టర్ మాత్రం సూపర్ స్టార్ తో సినిమా ఆశ వదులుకోవట్లేదని తెలుస్తుంది. ఐతే సూపర్ స్టార్ ఫ్యాన్స్ కూడా బోయపాటి శ్రీను సినిమాల్లో మహేష్ బాబు అనగానే ఆహా ఆ ఊహే ఎంత బాగుందో అన్నట్టుగా ఫీల్ అవుతున్నారు.



## నిధానమే ప్రధానం వెంకీమామ

సుదీర్ఘ కాలం తర్వాత సీనియర్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్ సాలిడ్ సక్సెస్‌ను అందుకున్నారు. ఇక వెంకీ మామ పనైపోయింది అనుకుంటున్న సమయంలో అనూహ్యంగా 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో ఇండస్ట్రీ హిట్ కొట్టారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించిన ఆ సినిమా కేవలం తెలుగులో మాత్రమే విడుదల అయ్యి రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈమధ్య కాలంలో కేవలం తెలుగులో మాత్రమే విడుదల అయ్యి సాధించలేకపోయిన రూ.100 కోట్ల షేర్‌ను సున్నాయాసంగా దక్కించుకుంది. వసూళ్ల విషయం పక్కన పెడితే ఏళ్లకు ఏళ్లు థియేటర్లకు దూరంగా ఉన్న వారిని ఆ సినిమాతో వెంకీ మామ థియేటర్లకు రప్పించారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ సక్సెస్ దక్కడంతో వెంకటేష్ వెంటనే కొత్త సినిమాను షురూ చేస్తాడని, ఇదే ఏడాదిలో ఆ సినిమా వచ్చే అవకాశాలు ఉన్నాయంటూ ప్రచారం జరిగింది. కానీ వెంకటేష్ నిదానమే ప్రధానం అనే సూత్రంతో నడుస్తున్నట్లు అనిపిస్తుంది. ఆ సినిమా వచ్చి దాదాపు మూడు నెలలు కావస్తోంది. అయినా ఇప్పటి వరకు కొత్త సినిమా విషయలంలో వెంకీ నుంచి ఎలాంటి అప్‌డేట్ లేదు. ఆ మధ్య నందు అనే దర్శకుడితో వెంకటేష్ సినిమా చేయబోతున్నట్లు ప్రచారం జరిగింది. కానీ ఇంకా అది చర్చల దశలోనే ఉందని, వెంకటేష్ ఇమేజ్‌కి తగ్గట్లుగా, ఆయన బాడీ లాంగ్వేజ్‌కి తగ్గట్లుగా మంచి వినోదభరితమైన కథను సిద్ధం చేసే పనిలో నందు ఉన్నాడని తెలుస్తోంది. ఈ సమ్మర్ మొత్తం వెంకటేష్ విరామంలోనే ఉంటాడట. కనుక ఈ ఏడాది ద్వితీయార్థంలో వెంకటేష్ సినిమా పట్టాలెక్కే అవకాశాలు ఉన్నాయి. అది కూడా నందు స్క్రిప్ట్‌తో మెప్పిస్తేనే వెంకటేష్ డేట్లు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. నందుతో సినిమా తర్వాత మరోసారి అనిల్ రావిపూడి దర్శకత్వంలోనే వెంకటేష్ సినిమాను చేయాల్సి ఉంది. అది సంక్రాంతికి వస్తున్నాం సీక్వెల్ అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 2027 సంక్రాంతికి వచ్చే విధంగా సంక్రాంతికి వస్తున్నాం సీక్వెల్‌ను ప్లాన్ చేయనున్నారు. అంటే వచ్చే ఏడాది సమ్మర్ వరకు సీక్వెల్ పనులను మొదలు పెట్టాలి. అంటే అప్పటి వరకు నందుతో సినిమా మొదలు అయితే షూటింగ్ పూర్తి చేయాల్సి ఉంటుంది. ఏది ఏమైనా సక్సెస్ వచ్చింది కదా అని వెంటనే వెంకటేష్ తదుపరి సినిమా విషయంలో తొందర పడటం లేదు. చాలా కాలం తర్వాత వచ్చిన సక్సెస్‌ను ఎంజాయ్ చేయడంతో పాటు, మరో సక్సెస్‌ను తన ఖాతాలో వేసుకోవడం కోసం స్క్రిప్ట్ విషయంలో అదనపు జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. తన నుంచి వినోదాత్మక సినిమాలను ప్రేక్షకులు ఆదరిస్తున్న నేపథ్యంలో వెంకీ మామ రాబోయే రెండు మూడు ఏళ్ల పాటు అవే తరహా సినిమాలతో రావాలని భావిస్తున్నాడట. ప్రయోగాత్మక సినిమాలు, యాక్షన్ సినిమాలను కాస్త తగ్గించాలని కూడా వెంకీ భావిస్తున్నాడని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. అందుకే ఇప్పటికే విని ఓకే చేసిన యాక్షన్ సినిమాల కథలను పక్కకు పెట్టేశాడని టాక్ వినిపిస్తుంది.



## వారసుల చేతుల్లో టాలీవుడ్ ఫ్యూచర్

ఎన్టీఆర్, రామ్ చరణ్, బన్నీ, ప్రభాస్, మహేష్ జనరేషన్ హీరోలతో టాలీవుడ్ పాన్ ఇండియాలో సంచలనం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. రీజనల్ మార్కెట్ ని దాటి ఇప్పుడీ హీరోలు సినిమాలు చేస్తున్నారు. హీరోలగా వీళ్ల కెరీర్ ఇంకా మరో 10- 15 ఏళ్ల మధ్యలో ఉంటుంది. సూపర్ స్టార్ మహేష్ లా మెయింటెన చేయగల్గితే మరో 10 ఏళ్ల కెరీర్ ఉంటుంది. లేదంటే? అంతకు ముందు రిటైర్మెంట్ ప్రకటించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఫ్యూచర్ స్టార్లను అందించాల్సిన బాధ్యత వాళ్లపై ఉంది. ఎన్టీఆర్ కు ఇద్దరు కొడుకు లున్నారు. కాబట్టి ఆ ఫ్యామిలీ నుంచి హీరోలు దిగిపోతారు. బన్నీకి కూడా వారసుడు ఉన్నాడు. మహేష్‌కి కూడా ఓ కొడుకు ఉన్నాడు. ప్రభాస్ ఇంకా పెళ్లి చేసుకోలేదు. పెళ్లి చేసుకుని ఇండస్ట్రీకి వారసుడిని అందించాల్సిన బాధ్యత అతడిపై ఉంది. అయితే ఈ జనరేష్ కిడ్స్ కంటే ముందు టాలీవుడ్ ఫ్యూచర్ అన్నది వీళ్లపైనే ఆధారపడి ఉంది. ఇప్పటికే మహేష్ కుమారుడు గౌతమ్.. మాస్ రాజా రవితేజ కుమారుడు మహాదన్ భూపతి, పవన్ కళ్యాణ్ కుమారుడు అకీరానందన్ వయసులు 18 నుంచి 21 లోపు ఉన్నాయి. అంటే హీరో వయసుకు వచ్చేసినట్లే. వారసులను లాంచ్ చేయాలని ఇప్పటికే ఆ హీరోలపై ఒత్తిడి మొదలైంది. ముఖ్యంగా రవితేజ రిటైర్ మెంట్ ఇచ్చేసి కుమారుడిని తెరపైకి తెస్తే బాగుంటుందని చాలా మంది ఆశిస్తున్నారు. కానీ రాజా వయసు మీద తగ్గేదే లే అంటూ సినిమాలు చేస్తున్నాడు. మహేష్ కి ఇంకా 15-20 ఏళ్ల కెరీర్ ఉంది. కానీ మరో ఐదేళ్లలో గౌతమ్ ని లాంచ్ చేస్తే బాగుంటుందని అభిమానలు ఆశిస్తున్నారు. ఇక పవన్ వారసుడిగా అకీరా నందన్ ఏ క్షణమైనా లాంచ్ అయ్యే అవకాశం ఉంది. పీకే రాజకీయంగా బిజీగా ఉండ టంతో? అకీరాని లాంచ్ చేయాలనే ఆలోచనలో ఆ ఫ్యామిలీ ఉంది. వీళ్లు లాంచ్ అవ్వడమే కాదు. రెండు కీలక అప్‌డేట్స్ పరిశ్రమను అంతే విధిగా ముందుకు తీసుకెళ్లాల్సిన బరువైన బాధ్యత కూడా ఉంది. వాళ్ల నాన్నలే పాన్ ఇండియా సినిమాలు చేస్తోన్న నేపథ్యంలో ఈ ఫ్యూచర్ స్టార్స్ అంతా పాన్ వరల్డ్ సినిమాలు చేసి తెలుగు పరిశ్రమ ఖ్యాతిని రెట్టింపు చేయాలి. అప్పుడే తండ్రికి తగ్గ తనయులుగా చిత్ర పరిశ్రమ చరిత్రలో నిలు స్తారు. బాలీవుడ్ లో ఖాన్ లు..కపూర్ వారసులు లాంచ్ అయితో ఎంతటి హైప్ ఉంటుందో? అంతకు మించిన హై ఈ వారసులకు టాలీవుడ్ లో ఉంటుంది.




## మంచి కథలకు, కొత్త టాలెంట్‌ని ఎంకరేజ్ చేయడానికి గొప్ప వేదిక 'కథాసుధ'

'కొత్తవారిని తయారు చేయడంలో ఆనందం వేరు. మంచి కథలకు, కొత్త టాలెంట్ ని ఎంకరేజ్ చేయడానికి కథాసుధ గొప్ప వేదిక'అన్నారు దర్శకేంద్రుడు కె రాఘవేంద్రరావు. కె రాఘవేంద్రరావు, దర్శకుడు సతీష్ వేగేశ్న సూపర్ విజన్ లో ఈటీవీ విన్ లో ప్రసారం కానుంది కథాసుధ. ప్రతి అదివారం ఓ అద్భుతమైన కథతో అలరించబోతోంది. 'కథాసుధ' కి సంబధించిన టైటిల్, ప్రోమో లాంచ్ ఈవెంట్ ఈ రోజు గ్రాండ్ గా జరిగింది. ఈ ఈవెంట్ లో బ్లాక్ బస్టర్ డైరక్టర్ అనిల్ రావిపూడి, డైరెక్టర్ సతీష్ వేగ్నేశ, బివిఎస్ రవి, తనికెళ్ళభరణి తో పాటు కథాసుధ టీం అంతా పాల్గొన్నారు. దర్శకేంద్రుడు కె రాఘవేంద్రరావు మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. బిగినింగ్ డేస్ లో దర్శకుడు కావాలని అవకాశాల కోసం చాలా ఇబ్బంది పడతాం. ఎన్నో సక్సెస్ఫుల్ సినిమాలు తీసిన తర్వాత నాకు ఒక ఆలోచన వచ్చింది. పాత నీరు వెళ్లి కొత్త నీరు రావడం సహజం. మనం ఫ్యూచర్ లో ఏం చేయాలి అని ఆలోచిస్తున్నప్పుడు ..అప్పుడే ఈటీవీ కూడా స్టార్ట్ అయింది. ఈటీవీ ద్వారా రామోజీరావు, బాపినీడు, అజయ్ శాంతి అందరం కలిసి శాంతినివాసం సీరియల్ స్టార్ట్ చేశాం. కొత్త దర్శకుల్ని రచయితల్ని నటీనటుల్ని పరిచయం చేయొచ్చు అనే ఉద్దేశంతో చేసిన కార్యక్రమం ఇది. శాంతి నివాసం ద్వారా రాజమౌళిని పరిచయచేసి తర్వాత దర్శకుడిగా స్టూడెంట్ నెంబర్ వన్ సినిమాని చేయడం జరిగింది. దానికి బహుమతిగా రాజమౌళి బాహుబలి సినిమాని ఇచ్చారు.

శాంతి నివాసం నుంచి ఇప్పుడు కలిసుందాం రా వరకు ఈటీవీకి నాకు ఆ అనుబంధం కొనసాగుతూనే ఉంది. యూ ట్యూబ్‌లో చాలా అద్భుతమైనటువంటి ప్రతిభావంతులు ఉన్నారు. మంచి డైలాగ్స్ కథలు రాసిన వారిని సెలెక్ట్ చేసాం. కొత్తవారిని తయారు చేయడంలో ఆనందం వేరు. ఇందులో నాలుగు ముప్పై నిమిషాల నిడివి గల సినిమాలు 17 రోజుల్లో తీశాం. కొత్త టాలెంట్‌ని ఎంకరేజ్ చేయ డానికి కథా సుధా గొప్ప వేదిక. కొత్త దర్శకులు రచయితలు నటీనటులు దీంతో పరిచయం కావడం చాలా ఆనందంగా వుంది'అన్నారు.

## యువతను ఆకట్టుకునే 'మధురం'



యంగ్ హీరో ఉదయ్ రాజ్, వైష్ణవి సింగ్ జంటగా శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్ పతాకంపై రాజేష్ చికిలే దర్శకత్వంలో అభిరుచి గల నిర్మాత యం.బంగారాజు నిర్మించిన చిత్రం మధురం. ఎ మెమొరబుల్ లవ్ అనేది ట్యాగ్ లైన్. టీనేజ్ లవ్ స్టోరీగా తెరకెక్కిన ఈ చిత్రం.. ఇప్పటికే షూటింగ్‌తో సహా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుని విడుదలకు రెడీ అవుతోంది. ఏప్రిల్ 18న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో ఉదయ్ రాజ్ మాట్లాడుతూ.. 'శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్స్ అధినేత బంగారాజు ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. అలాగే దర్శకుడు రాజేష్ అత్యద్భుతంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. మా కెమెరామెన్ మనోహర్ ఎక్సలెంట్ ఫోటోగ్రఫీ చేశారు. అలాగే మా మ్యూజిక్ డైరెక్టర్ వెంకీ వీణ సూపర్బ్ సాంగ్స్ ఇచ్చారు. మధురం ఎ మెమొరబుల్ లవ్.. ఇట్స్ ఎ క్లీన్ యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్.. అందరూ ఎంజాయ్ చేసే విధంగా ఈ చిత్రం ఉంటుంది. ఈ సినిమా నాకు టర్నింగ్ పాయింట్ అవుతుంది" అని అన్నారు.

## 'ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ'తో ఆమనికి జాతీయ అవార్డు రావాలి

మురళీ మోహన్, ఆమని ప్రధాన పాత్రధారులుగా ఉషారాణి మూవీస్ బ్యానర్ మీద వల్లూరి రాంబాబు నిర్మాతగా టి.వి. రవి నారాయణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఆంధ్రుల అన్నపూర్ణ



డొక్కా సీతమ్మ'. ఈ చిత్రానికి రాహుల్ శ్రీవాస్తవ్ కెమెరామెన్‌గా పని చేశారు. కార్తిక్ కోడకండ్ల సంగీతాన్ని అందించారు. ఎం. రవి కుమార్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేశారు. ఈ మూవీ టైటిల్ పోస్టర్ రిలీజ్ ఈవెంట్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబికా కృష్ణ, రేలంగి నరసింహారావు వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం..

మురళీ మోహన్ మాట్లాడుతూ .. 'డొక్కా సీతమ్మ వంటి మహనీయురాలి కథతో సినిమాను చేస్తున్నాం. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది. వచ్చిన ప్రతీ ఒక్కరికీ కడుపునిండా అన్నం పెట్టి పంపేవారు. ఇలాంటి గొప్ప వారి గురించి ప్రస్తుత తరానికి తెలియాలి. డైరెక్టర్ రవి చాలా రీసెర్చ్ చేసి ఈ కథను తయారు చేశారు. ఆమని చాలా మంచి ఆర్టిస్ట్. అలాంటి గొప్ప ఆర్టిస్ట్‌కు డొక్కా సీతమ్మ పాత్ర వచ్చింది. ఆమని కి ఈ సినిమాతో జాతీయ అవార్డు రావాలి. అందరూ ఈ సినిమాను చూడాలి. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్' అని అన్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144

డిజిటల్ న్యూస్ పేపర్

ఆదివారం 30, మార్చి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

